నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ మంగళవారం 30-3-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక: 198 పేజీలు: 4 వెల: రూ.1/-

దేశంలో మరింతగా పెరుగుతున్న కరోనా కేసులు

ఒక్క మహారాష్ట్రలోనే 40,414 మందికి పాజిటివ్

అవసరమైతే మళ్లీ లాక్‌డౌన్ తప్పదన్న సిఎం

న్యూఢిల్లీ,మార్చి29(ఆర్ఎన్ఎ): దేశంలో కరోనా మహమ్మారి ఉగ్రరూపాన్ని చూపిస్తోంది. ప్రస్తుతం దేశంలో గతేడాది అక్టోబర్ నాటి విజృంభణ కనిపిస్తోంది. సగం కేసులు మహారాష్ట్రలోనే ఉన్నాయి. అవసరైతే లాక్‌డౌన్ తప్పదని మహా సిఎం ఉద్ధవ్ థాక్రే హెచ్చరించారు. తాజాగా 9,13,319 కొవిడ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా.. 68,020 కొత్త కేసులు వెలుగుచూశాయి. 291 మంది ప్రాణాలు వదిలారు. మొత్తంగా కరోనా సోకిన వారి సంఖ్య కోటీ 20లక్షల మార్కును దాటింది. నిన్నటివరకు 1,61,843 మంది ప్రాణాలు కోల్పోయారని సోమవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇక, పాజిటివ్ కేసుల్లో పెరుగుదల మూలంగా కొవిడ్‌తో బాధపడుతున్న వారి సంఖ్య కూడా ఎక్కువవుతోంది. ప్రస్తుతం క్రియాశీల కేసుల సంఖ్య ఐదు లక్షల మార్కును దాటేసింది. ఆ రేటు నాలుగు శాతం దాటింది. మరోవైపు, నిన్న 32,231 మంది కరోనా నుంచి కోలుకున్నారు. మొత్తం మీద కోటి 13లక్షల పైచిలుకు మంది వైరస్‌ను జయించగా..రికవరీ రేటు 94.59 శాతానికి పడిపోయింది. ఇక, కరోనా వైరస్ టీకాల విషయానికొస్తే..మార్చి 28న కేవలం 2,60,653 మందికి మాత్రమే టీకా డోసులు అందాయి. ఇప్పటివరకు టీకా వేయించుకున్నవారి సంఖ్య 6,05,30,435కి చేరింది. మహారాష్ట్రను కరోనా పీడిస్తోంది. మరోసారి లాక్‌డౌన్ తప్పని పరిస్థితులు కల్పిస్తోంది. తాజాగా రికార్డు స్థాయిలో 40,414 మందికి కరోనా సోకడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. కొవిడ్‌తో ఆదివారం ఒక్కరోజే 108 మంది మృత్యుఒడికి చేరుకున్నారు. దేశంలో మొత్తం కేసులు, మరణాల విషయంలో మహారాష్ట్ర వాటానే అధికంగా ఉంది. కొత్త కేసుల్లో మూడింట రెండొంతులు ఇక్కడే బయటపడ్డాయి. అలాగే ఆ ఒక్క రాష్ట్రంలోనే 3,27,241 మంది వైరస్‌తో బాధపడుతున్నారు. ఇప్పటివరకు 27,13,875 మందికి వైరస్ సోకగా..23,32,453 మంది దాన్నుంచి కోలుకున్నారు. రాష్ట్రంలో కరోనా పరిస్థితులను నిశితంగా గమనిస్తోన్న ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే..లాక్‌డౌన్‌ను ఎలా విధించాలో కార్యచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

కరోనా చైనా ల్యాబ్ నుంచి విడుదల కాలేదు

గబ్బిలాల ద్వారానే వ్యాప్తించిందన్న ఆరోగ్య సంస్థ నివేదిక

న్యూఢిల్లీ,మార్చి29(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ ల్యాబ్ నుంచి లీక్ కాలేదని.... గబ్బిలాల నుంచి మరో జంతువు ద్వారా మనుషులకు సోకి ఉండే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని డబ్ల్యూహెచ్‌వో, చైనా అధ్యయనం తేల్చింది. ల్యాబ్ నుంచి లీకయ్యే అవకాశాలు చాలా చాలా తక్కువ అని ఈ అధ్యయనం అభిప్రాయపడింది. అయితే ఈ రిపోర్టు ముందుగా ఊహించినట్లే ఉండటం గమనార్హం. ఇందులో చాలా ప్రశ్నలకు అసలు సమాధానాలే లేవు. ఇప్పుడు కూడా ల్యాబ్ లీక్ అంశాన్ని వదిలేసి మిగతా అంశాలపై మరింత విచారణ జరపాల్సిన అవసరం ఉన్నదని డబ్ల్యూహెచ్‌వో, చైనా సంయుక్త నివేదిక చెప్పడం గమనార్హం. గత జనవరిలోనే చైనాకు వెళ్లిన ప్రపంచ ఆరోగ్య సంస్థ బృందం కరోనా మూలాలను పరిశీలించింది. అయితే నివేదికను మాత్రం ఎప్పటికప్పుడు ఆలస్యం చేస్తూ వచ్చింది. ప్రపంచమంతా ఈ మహమ్మారికి చైనాను బాధ్యురాలిని చేస్తున్న నేపథ్యంలో ఈ రిపోర్టును చైనా మారుస్తోందా అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. నిజానికి కరోనా విషయంలో మొదటి నుంచీ డబ్ల్యూహెచ్‌వోది చైనా అనుకూల ధోరణిగానే ఉంది. జెనీవాలో ఉన్న ఓ దౌత్యవేత్త ద్వారా ఈ ముసాయిదా రిపోర్టును ప్రముఖ ఏజెన్సీ అసోసియేటెడ్ ఏజెన్సీ సంపాదించింది. దీనిని డబ్ల్యూహెచ్‌వో అధికారికంగా రిలీజ్ చేయాల్సి ఉంది. అయితే అందకు ముందే ఇందులో ఏమైనా మార్పులు చేస్తారా అన్నదానిపై ఇంకా స్పష్టత లేదు.

రాష్ట్రపతి,ప్రధాని, కెసిఆర్ హోళీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ,మార్చి29(ఆర్ఎన్ఎ): హోలీ పండుగ సందర్భంగా రాష్ట్రపతి రామనాథ్‌కోవింద్, ప్రధాని మోడీదేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. 'ఈ పండుగ రకరకాల రంగులు కలబోసిన పండుగ మాత్రమే కాకుండా... సామాజిక సామరస్యాన్ని తెలిజేస్తుందని రాష్ట్రపతి కోవింద్ అన్నారు. ప్రజల జీవితాలలో ఆనందం, ఆశను కలిగిస్తుంది. అలాగే ఈ పండుగ మన సాంస్కృతిక వైవిధ్యానికి, సమగ్రమైన జాతీయవాద స్ఫూర్తిని మరింత పెంచతుంది' అని రాష్ట్రపతి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇక ప్రధాని నరేంద్రమోడీతోపాటు, ఇతర రాజకీయ నాయకులు కూడా హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రపతి రామనాథ్‌కోవింద్ గుండెనొప్పి రావడంతో గత శనివారం మధ్యాహ్నం ఎయిమ్స్ ఆసుప్రతిలో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన చికిత్స పొంతున్నారు. ఇకపోతే ప్రధాని మోడీ కూడా హోళీ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని దేశ ప్రజలందరికీ భారత ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండగతో ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన సోమవారం ట్విటర్ ద్వారా వెల్లడించారు. 'దేశ ప్రజలందరికీ హోలీ పర్వదిన శుభాకాంక్షలు. హోలీ సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం వెల్లివిరియాలి. ఈ పండగ అందరిలో కొత్త శక్తిని నింపుతుంది' అని మోడీ పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా దేశ ప్రజలకు ట్విటర్ ద్వారా హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రంగుల పండగ అందరి జీవితాల్లో ఆనందం, శాంతి, ఆరోగ్యాలను ప్రసాదిస్తుందని వారు అభిలషించారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కరోనా తిరిగి ప్రబలుతున్న నేపథ్యంలో బహిరంగ ప్రదేశాల్లో గుమిగూడకుండా, కొవిడ్ నిబంధనలను అనుసరించి హోలీ జరుపుకోవాలని సీఎం కేసీఆర్ ప్రజలకు సూచించారు.

తెలంగాణలో కొత్తగా 403 పాజిటివ్ కేసులు

కొవిడ్‌తో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి

ఎమ్మెల్సీ వాణిదేవికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ

హైదరాబాద్,మార్చి29(ఆర్ఎన్ఎ): తెలంగాణలో రోజువారి కరోనా కేసుల్లో కాస్త తగ్గుదల నమోదైంది. గడిచిన 24 గంటల్లో 33,930 పరీక్షలు నిర్వహించగా 403 పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. ఈ సంఖ్య అంతకు ముందు రోజు 535గా ఉంది. తాజా కేసులతో ఇప్పటి వరకూ రాష్ట్రంలో నమోదైన కేసుల సంఖ్య 3,06,742కి చేరింది. మరోవైపు కొవిడ్‌తో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందడంతో..ఇప్పటి వరకూ ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1690గా ఉంది. తాజాగా 313 మంది కొవిడ్‌ను జయించగా.. ఇప్పటి వరకూ కోలుకున్నవారి సంఖ్య 3,00,469కి పెరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో 4,583 క్రియాశీల కేసులు ఉండగా.. వీరిలో 1,815 మంది హోమ్ ఐసోలేషన్‌లో ఉన్నారు. ఇక జీహెచ్ఎంసీ పరిధిలో 146 కొత్త కేసులు నమోదయ్యాయి. తెలంగాణలో ఇప్పటి వరకు 1,00,53,026 కొవిడ్ టెస్టులు నిర్వహించారు.రాష్ట్రంలో కొవిడ్ వ్యాక్సినేషన్‌లో భాగంగా నిన్న 9,962 మందికి డోస్-1, 5 మందికి డోస్-2 టీకా వేశారు. ఇప్పటి వరకు 9,38,658 మందికి డోస్-1, 2,34,508 మందికి డోస్-2 కరోనా టీకా వేసినట్లు వైద్య ఆరోగ్యశాఖ బులిటెన్ విడుదల చేసింది. ఇదిలావుంటే ఎమ్మెల్సీ సురభి వాణీదేవి కరోనా బారిన పడ్డారు. ఆర్‌టీపీసీఆర్ టెస్టులో తనకు కొవిడ్ నిర్ధారణ అయ్యిందని ఆమె ఆదివారం రాత్రి ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ప్రస్తుతం తాను హోం ఐసోలేషన్‌లో ఉన్నానని, ఇటీవల తనను కలిసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హోం ఐసోలేషన్‌తో పాటు అవసరమైతే కోవిడ్ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. అయితే ఈనెల 20న వాణి దేవి సీఎం కేసీర్‌ను కలిశారు. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీగా విజయం సాధించిన అనంతరం కృతజ్ఞతలు తెలిపేందుకు కేసీఆర్‌ను కలిశారు. ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ తరుపున సురభి వాణిదేవి గెలుపొందిన విషయం తెలిసిందే.

నోముల తనయునికే సాగర్ టిక్కెట్

సిఎం కెసిఆర్ నిర్ణయం..బి..ఫారమ్ అందచేత

కలసికట్టుగా పనిచేయాలని హితవు

నేడు నామినేషన్ వేయనున్న భగత్

బిజెపి అభ్యర్థిగా నివేదితకు ఛాన్స్ ?

హైదరాబాద్,మార్చి29(ఆర్ఎన్ఎ): నాగార్జునసాగర్ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థిగా నోముల భగత్‌ను సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ మేరకు భగత్‌కు కేసీఆర్ బీ ఫామ్ ఇచ్చారు. సోమవారం ఉదయం భగత్ నామినేషన్ వేస్తారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో

మంత్రి జగదీశ్వర్ రెడ్ఇ తదితరుల సమక్షంలో ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రకటించి బిఫారమ్ అందచేశారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ దిగ్గజం జానారెడ్డిని ఢీకొట్టేందుకు సరైన అభ్యర్థి కోసం చివరిదాకా సర్వేలపై సర్వేలు చేసిన సీఎం కేసీఆర్.. దివంగత ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య తనయుడు భగత్‌కే టికెట్ ఇవ్వాలని నిర్ణయించారు. దుబ్బాక, గ్రేటర్ హైదరాబాద్‌లో జరిగిన నష్టాన్ని పట్టభద్రుల ఎన్నికల్లో పూడ్చుకున్నామని.. నాగార్జునసాగర్ ఉప ఎన్నికలో భారీ మెజారిటీ సాధించి ఇక తిరుగులేదని నిరూపించుకోవాలని.. అధికార టీఆర్ఎస్ భావిస్తోంది. దీంతో సాగర్ ఉప ఎన్నికకు సంబంధించిన ప్రతి అంశాన్నీ కేసీఆర్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలోనే అభ్యర్థి ఎవరనేది మంత్రులకు, ఎమ్మెల్యేలకు సైతం తెలియకుండా చివరిదాకా సీఎం గోప్యత పాటించారు. కాగా.. పార్టీ తరపున అభ్యర్థి ఖరారు కాకముందే.. ప్రచార బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యేలు స్థానికంగా తీవ్రస్థాయిలో పనిచేస్తున్నారు. గత ఆచారాలను పాటిస్తూ దుబ్బాకలో పాటించిన ఆచారాన్ని కొనసాగింపుగా దివంగత ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య కుమారుడు భగత్ కుమార్‌కు టీఆర్ఎస్ టికెట్ ఇచ్చింది.

అలాగే పార్టీ ప్రచారం కోసం 28లక్షల చెక్‌ను కూడా అందించారు. అయితే బీజేపీ తమ అభ్యర్థిని ఇంకా ఖరారు చేయలేదు. సాగర్ ఉప ఎన్నికలో టికెట్ ఆశించిన టీఆర్ఎస్ నేత కోటిరెడ్డికి ఎమ్మెల్సీ ఇస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో సీఎం కేసీఆర్.. జిల్లా నేతలతో మాట్లాడి.. దిశానిర్దేశించారు. అక్కడే భగత్‌కు బీఫామ్ కూడా అందజేశారు. ఇప్పటి వరకు వేచి చూసే ధోరణిలో కనిపించిన బీజేపీ కూడా తమ అభ్యర్థిగా కంకణాల నివేదితా రెడ్డి పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. అయితే నివేదితా రెడ్డి ఇప్పటికే నామినేషన్ వేయడం గమనార్హం.

అయితే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్... ఆశావాహుల జాబితాలో ఉన్న అంజయ్య యాదవ్, నివేదితారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రవి నాయక్‌లతో చర్చలు జరిపి... చివరకు నివేదిత పేరును ఖరారు చేశారని చెబుతున్నారు. రాష్ట్రంలో సీనియర్ నేత, సుదీర్ఘ కాలం మంత్రిగా పని చేసిన జానా రెడ్డి బరిలోకి దిగుతుండటంతో ఆయనను ఓడించేందుకు ఇటు టీఆర్ఎస్.. అటు బీజేపీ.. రెండు పార్టీలు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నాయి.

ఎన్సీపి నేత పవార్‌కు అనారోగ్యం

-ముంబై ఆస్పత్రిలో చేరిక

ముంబై,మార్చి29(ఆర్ఎన్ఎ):సీనియర్ రాజకీయ నాయకుడు, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధ్యక్షుడు శరద్‌పవార్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. కడుపులో నొప్పిగా ఉందని చెప్పడంతో కుటుంబసభ్యులు ఆయనను ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ పవార్‌కు అన్ని రకాల పరీక్షలు చేసిన వైద్యులు మూత్రాశయంలో సమస్య ఉన్నట్లు నిర్ధారించారు. ఈ విషయాన్ని ఎన్‌సీపీ నేత నవాబ్ మాలిక్ మీడియాకు వెల్లడించారు. సమస్య చిన్నదేనని, ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదని వైద్యులు చెప్పినట్లు ఆయన తెలిపారు. అయితే, శరద్‌పవార్‌కు బ్లడ్ థిన్నింగ్ సమస్య ఉందేదని, అందుకు సంబంధించి ఆయన కొద్ది రోజులుగా చికిత్స తీసుకుంటున్నారని, ప్రస్తుతం మూత్రాశయం సమస్య కారణంగా ఆ ట్రీట్‌మెంట్‌ను నిలిపి వేస్తున్నట్లు వైద్యులు చెప్పారని నవాబ్ మాలిక్ పేర్కొన్నారు. మార్చి 31న పవార్ తిరిగి ఆస్పత్రిలో అడ్మిట్ అవుతారని, ఆ రోజు వైద్యులు ఆయనకు ఎండోస్కోపి నిర్వహించి మైనర్ సర్జరీ చేయనున్నారని చెప్పారు. అనారోగ్యం కారణంగా పవార్ హాజరుకావాల్సిన అన్ని కార్యక్రమాలను రద్దు చేసినట్లు తెలిపారు.

మాస్కు లేకుండా అనుమతి

షాపు యజమానికి 2వేల జరిమానా

హైదరాబాద్,మార్చి29(ఆర్ఎన్ఎ): గ్రేటర్ హైదరాబాద్‌లో కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో మాస్కులు తప్పనిసరి చేస్తూ జీహెచ్ఎంసీ నిర్ణయం తీసుకుంది. ఫతేనగర్‌లో మాస్క్ లేకుండా కస్టమర్స్‌ను షాపులోకి అనుమతించిన ఓ షాపు యజమానికి 2 వేల జరిమానా విధించారు. రాష్ట్రంలో కరోనా కేసుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. కేసుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించిన విషయం తెలిసిందే. మరింత పకడ్బందీగా కొవిడ్ నిబంధనల అమలులో భాగంగా.. మాస్క్ ధరించడాన్ని తప్పనిసరి చేసింది. బహిరంగ ప్రదేశాలు, పని ప్రాంతాలు, ప్రజా రవాణా వాహనాల్లో ప్రతి ఒక్కరూ మాస్కు ధరించడాన్ని తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మాస్క్ ధరించని వారిపై విపత్తు నిర్వహణ చట్టం-2005లోని 51 నుంచి 60 సెక్షన్లతో పాటు ఐపీసీ 188 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఆ చట్టాల ప్రకారం రూ.1000 జరిమానాతో పాటు ఆరునెలల జైలు శిక్ష విధించే అధికారం ఉంది. ఇక హోలీ వేడుకలను బహిరంగంగా జరుపుకోవడాన్ని కూడా సర్కారు నిషేధించింది. దీనితో పాటు షబ్-ఏ-బరాత్, ఉగాది, శ్రీరామనవమి, మహవీర్ జయంతి, గుడ్ ఫ్రైడే, రంజాన్, తదితర పండుగల వేడుకలపైనా ఏప్రిల్ 30 వరకు ఆంక్షలు విధించింది.

వ్యాక్సిన్ తీసుకున్న ఎమ్మెల్సీ కవిత తదితరులు

హైదరాబాద్,మార్చి29(ఆర్ఎన్ఎ): తెలంగాణలో కరోనా మహమ్మారి విజృంభణ కొనసాగుతోంది. రోజురోజుకు కేసులు పెరుగుతూనే ఉన్నాయి. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో కొత్తగా 403 కరోనా కేసులు నమోదు కాగా.. కరోనా వల్ల మరో ఇద్దరు మృతి చెందారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కరోనా వ్యాక్సిన్ తీసుకున్నారు. సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో కవిత కరోనా టీకా మొదటి డోను వేయించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. వ్యాక్సిన్ తీసుకోవడంలో ఎలాంటి అపోహలు వద్దని ప్రజలకు సూచించారు. అర్హులైన ప్రతిఒక్కరు టీకా తీసుకోవాలని కోరారు. ఇటీవల కవిత భర్త అనిల్‌కు కరోనా పాజిటివ్ అని తేలింది. దీంతో ఆమెతోపాటు కుటుంబ సభ్యులంతా హోం క్వారంటైన్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఇకపోతే రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ దంపతులు, మంత్రి నిరంజన్ రెడ్డి కొవిడ్ వ్యాక్సిన్ తీసుకున్నారు. నిమ్స్ హాస్పిటల్‌లో తన సతీమణి రోహిణితో కలిసి ఎంపీ సంతోష్ కరోనా టీకా మొదటి డోసు వేయించుకున్నారు. మహమ్మారి బారిన పడకుండా ఉండాలంటే

ప్రతి ఒక్కరూ కొవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. టీకా తీసుకోవడం వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని, ప్రజలు భయపడాల్సిన పనిలేదని చెప్పారు. ఆరోగ్య వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి నిమ్స్ దవాఖానలో కరోనా టీకా తొలి డోసు తీసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. కరోనా విషయంలో అప్రమత్తత ముఖ్యమని చెప్పారు. కరోనా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనవసరమైన పనులకోసం బయటకు రాకపోవడం ఉత్తమమని చెప్పారు. ఆరోగ్యశాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

కుషాయిగూడలో అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం

-ప్రమాదంలో నాలుగు కూలర్ షాపులు ఒక ప్లాస్టిక్ షాప్ దగ్ధం

హైదరాబాద్,మార్చి29(ఆర్ఎన్ఎ): కుషాయిగూడలో అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. షార్ట్ సర్క్యూట్‌తో కూలర్ల షాప్‌లో మంటలు చెలరేగాయి. ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ ప్రమాదంలో నాలుగు కూలర్ షాపులు ఒక ప్లాస్టిక్ షాప్, ఫర్నిచర్ షాప్, దుస్తుల షాపుతో పాటు ఒక డీసీఎం వ్యాన్ కూడా పూర్తిగా మంటల్లో కాలిపోయాయి. సమాచారం అందుకున్న ÷ర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకునే సరికి షాపులన్నీ మంటల్లో బూడిదయ్యాయి. రాత్రి సమయంలో ప్రమాదం కావడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఘటనా స్థలానికి చేరుకున్న ÷ర్ సిబ్బంది వేగంగా స్పందించి.. మంటలను మిగతా ప్రాంతాలకు విస్తరించకుండా అదుపులోకి తీసుకొచ్చారు. కాగా.. విషయం తెలుసుకున్న షాప్ యజమానులు తమ షాపులు అగ్నికి ఆహుతి కావడంతో బాధితులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. అప్పు చేసి పెట్టుకున్న షాపులన్నీ క్షణాల్లో దగ్ధమైపోయాయంటూ కన్నీరుమున్నీరవుతున్నారు. కాగా మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ప్రమాద వార్త తెలిసిన వెంటనే అక్కడికి చేరుకున్నారు.. సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించారు.. బాధితలను ఓదార్చారు.. వారికి తగిన నష్టపరిహారం వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు.

ఒబామా నాయినమ్మ, సంఘసేవకురాలు మమా సారా కన్నుమూత

నైరోబి, మార్చి 29: అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా నాయినమ్మ, అనాథల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించిన మామా సారా (99) కన్నుమూశారు. సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు ఆమె తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కెన్యాలోని కిసుము నగరంలోగల జరమోగి ఒడింగా ఒడింగా టీచింగ్ అండ్ రిఫరల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆమె మరణించారు.

ఒబామా తండ్రికి పినతల్లి అయిన మమా సారా సంఘ సేవకురాలిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అనాథలు, బాలికలకు విద్యను అందించడానికి ఆమె ఎంతో కృషి చేశారు. ఒబామా తండ్రి సీనియర్ ఒబామాను స్కూల్‌కు తీసుకెళ్లడానికి ఆమె రోజూ తొమ్మిది కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కేవారట. తమ స్వగ్రామం కోగెలో నుంచి ఎన్జీయా నగరానికి ఆయనను తీసుకెళ్లి చదువు చెప్పించేవారట.

బరాక్ ఒబామా తను రాసిన 'డ్రీమ్స్ ఫ్రమ్ మై ఫాదర్' పుస్తకంలో మమా సారా గురించి ప్రస్తావించారు. 1988లో తొలిసారి ఆమెను కలుసుకన్నట్టు రాశారు. ఒబామా అమెరికా అధ్యక్షుడిగా తొలిసారి ప్రమాణం స్వీకారం చేసినప్పుడు మమా సారా హాజరయ్యారు. ఆ తర్వాత 2014లో ఒబామా ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించిన సమయంలో కూడా మమా సారా కార్యక్రమానికి వచ్చారు.

చదువంటే మమా సారాకు చాలా ఇష్టమట. ఒక మహిళ చదువుకుంటే ఆమె కుటుంబం మాత్రమే చదువుకున్నట్టు కాదని, యావత్ గ్రామం చదువుకున్నట్టని ఆమె తరచుగా చెప్పేవారట. చదువునే అవకాశం

లేని వారికి ప్రభుత్వాలు ఆ అవకాశాలు కల్పించాలని ఆమె ఎప్పుడూ చెబుతుండేవారట. కాగా, మమా సారా మృతికి కిసుము నగర గవర్నర్ అన్యాంగ్ న్యోంగో సహా పలువురు సంతాపం తెలిపారు.

నోముల భగత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

హైదరాబాద్,మార్చి29: నాగార్జున సాగర్ ఉప ఎన్నికలలో నోముల భగత్‌కు టికెట్ కేటాయించినందుకు సీఎం కేసీఆర్‌కు టీఆర్ఎస్ ఆస్ట్రేలియా శాఖ కృతజ్ఞతలు తెలిపింది.

నోముల ఝాన్సీ అధ్యక్షతన కాన్ఫెరాలో ఏర్పాటు చేసినసమావేశంలో టీఆర్ఎస్ ఆస్ట్రేలియా శాఖ తరపున నాగార్జున సాగర్‌లో ప్రత్యక్ష , పరోక్ష ప్రచారంలో పాల్గొని భగత్ కు అత్యధిక మెజారిటీ వచ్చే కృషి చేయాలని కమిటీ ఆధ్వర్యంలో తీర్మానించారు.

ఆస్ట్రేలియా నుంచి ఒక బృందం ప్రత్యక్షంగా పాల్గొనబోతున్నది. అలాగే ఆస్ట్రేలియా నుంచి సోషల్ మీడియా, ఫోన్ ల ద్వారా ప్రతి ఓటరను సంప్రదించనున్నారు. నోముల నరసింహయ్య కేవలం రెండేండ్లలో చేసిన సేవలను, జానారెడ్డి 35 సంవత్సరాలలో చేయలేకపోయారు.

సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే భగత్ ఎన్నికల అస్త్రాలని, కేసీఆర్ బొమ్మే విజయ అస్త్రమని ఆ శాఖ అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి తెలిపారు. సమావేశంలో రవి సాయల, రాకేష్ లక్కరసు, వీరు సాంబరాజు, సతీష్, రుద్ర, రమేష్, విజయ్ జాదవ్, భవాని, కిషోర్, శ్వేత, అనిత ఉగం తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో నేటినిజం

జగిత్యాలలో కరోనా కలకలం

-వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల,మార్చి29(ఆర్ఎన్ఎ): తెలంగాణలో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. జగిత్యాల మున్సిపాలిటీ లోని 8వ వార్డులో కరోనా కలకలం రేపుతోంది. వార్డు కౌన్సిలర్ సహా 15 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయి ంది. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చైర్మన్ శ్రావణి వార్డులో పర్యటించి పరీక్షలు చేయిస్తు న్నారు. ఒకే వార్డులో అన్ని కేసుల నమోదుపై పట్టణ వాసుల్లో ఆందోళన చోటు చేసుకుంది.

31న మరో మూడు రాఫెల్స్ రాక

న్యూఢిల్లీ,మార్చి29: మరో మూడు రాఫెల్ యుద్ధ విమానాలు ఈ నెల 31న ఫ్రాన్స్ నుంచి భారత్ చేరనున్నాయి. బోర్డియక్స్‌లోని మెరిగ్నాక్ ఎయిర్ బేస్ నుంచి బుధవారం ఉదయం 7 గంటలకు మూడు రాఫెల్స్ టేకాఫ్ అవుతాయి. అదే రోజు సాయంత్రం 7 గంటలకు గుజరాత్‌లోని ఎయిర్‌బేస్‌లో ల్యాండ్ అవుతాయి. మార్గమధ్యలో యూఏఈ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎయిర్‌బస్ 330 మల్టీ-రోల్ ట్రాన్స్‌పోర్ట్ ట్యాంకర్లు గల్ఫ్ ఆఫ్ ఒమన్ గగనతలంలో ఈ మూడు రాఫెల్స్‌కు గాలిలో ఇంధనం నింపుతాయి. ఈ మూడు రాఫెల్స్ రాకతో అంబాలాలోని గోల్డెన్ యారోస్ స్క్వాడ్రన్‌లో వీటి సంఖ్య 14కి చేరుతుంది.

మరోవైపు ఏప్రిల్ నెలలో తదుపరి బ్యాచ్ కింద 9 రాఫెల్స్‌ను భారత్‌కు ఫ్రాన్స్ అందజేయనున్నది. ఇందులో ఐదు రాఫెల్ యుద్ధ విమానాలను పశ్చిమ బెంగాల్‌లోని హసీమారా వైమానిక స్థావరంలో ప్రవేశపెడతారు. దీంతో షెడ్యూల్ ప్రకారం 2021లో రెండు రాఫెల్ స్క్వాడ్రన్స్‌ను భారత వాయుసేనకు అందుబాటులోకి తీసుకురావాలన్న కేంద్రం లక్ష్యం నెరవేరనున్నది.

పీచర సునీతారావు అవార్డుల కోసం రచనలకు ఆహ్వానం

ఇటీవలే స్వర్గస్థులైన శ్రీమతి పీచర సునీతారావు పేరుతో ఆమెభర్త విజేందర్‌రావు సాహిత

నేటినిజం
మంగళవారం 30-3-2021

విచ్చలవిడి జనసంచారంతో కరోనా దాడి !

దేశంలోనూ..ప్రపంచంలోనూ మళ్లీ కరోనా కేసులు పెరగడం ఆందోళన కలిగిస్తున్నాయి. పెళ్లిళ్లు, పేరంటాలు, జాతరలు, కర్మకాండలు,దేవాలయాల సందర్శనలు మొదలు ప్రజలు గుమికూడడానికి అవకాశం అన్ని ప్రాంతాల నుంచి కరోనా వ్యప్తి చెందుతోంది.

వారసంతలు కూడా కరోనా విస్తృతికి కారణం అవుతున్నాయి. ప్రజలు ఇష్టం వచ్చినట్లుగా జాగ్రత్తలు పాటించకుండా ఎక్కడ పడితే అక్కడ తిరుగు తున్నారు. యాదాద్రి ఆలయంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కరోనా బారిన పడ్డారు. ఇప్పటి వరకు వచ్చిన కేసులను అధ్యయనం చేస్తే ఇలాంటి నిజాలు బయటపడుతున్నాయి. స్కూళ్లపై ఆంక్షలు విధించి, మూసివేస్తున్న ప్రభుత్వాలు దేవాలయాలను మూసేయడం లేదు. కారణం వచ్చే ఆదాయం పోతుందన్న భయం కాబోలు.ఇటీవల దేశంలో రెండోదశలో కరోనా వేవ్ ఉన్నదన్న హెచ్చరికుల..పెరుగుతున్న కేసులు చూస్తున్నా.. ప్రజల్లో మార్పు కానరావడం లేదు. అలాగే భయమన్నది లేకుండా పోతోంది. ప్రస్తుత కరోనా వ్యాక్సిన్‌లో ఎంత వరకు విజయం సాధించాయన్నది మరిన్ని పరిశోధనలతో మాత్రమే నిగ్గు తేలనుంది. అయితే కరోనా వ్యాక్సిన్ 60 నుంచి 70 వాతం మేరకు పనిచేస్తోందని పరిశోధనలు తెలియచేస్తున్నాయి. ఈ దశలో మరోమారు సెకండ్‌వేవ్ ఆందోళన కలిగిస్తోంది. దేశంలో పెరుగున్న కేసుల్లో మహారాష్ట్రలోనే సగం ఉన్నాయి. అక్కడ విచ్చలవిడితనం కేసుల పెరుగదలకు కారణం అయ్యింది. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం వ్యాక్సినేషన్ జోరుగా సాగుతోంది. మనదేశం కూడా అనేక దేశాలకు వ్యాక్సిన్ సాయం అందిస్తోంది. ప్రపంచం మొత్తంమీద జనాభా అందరికీ ఈ వ్యాక్సిన్‌లను అందించడానికి కనీసం రెండు, మూడేళ్ళు పడుతుంది. కోవిడ్-19 మహమ్మారిని అంతం చేయడానికి అనేక దేశాల్లో రకరకాల వ్యాక్సిన్ లను కనుగొన్నారు. ఈ లోపు కరోనా వైరస్ కూడా చాలా వేగంగా మ్యుటేట్ అవుతోంది. అంటే తనను తాను మార్చుకుంటూ పరివర్తన చెందుతోంది. కరోనా వైరస్‌కు మనం వ్యాక్సిన్‌ను కనుగొని, దానిని ప్రయోగాత్మ కంగా పరిశీలించి, పని చేస్తుందని నిర్ధారించుకున్న తర్వాతనే పెద్ద సంఖ్యలో దానిని ఉత్పత్తి చేస్తారు. అందరికీ అందిస్తారు. ఈ పక్రియ మూడు, నాలుగేళ్ళు పడుతుంది. ఈలోగా ఆ కరోనా వైరస్ ఎన్నిసార్లు పరివర్తన చెందుతుందో బ్రిటన్‌లో కరోనా వైరస్ 8 సార్లు మ్యుటేట్ అయితే, దక్షిణాఫ్రికా వైరస్ 9 సార్లు మ్యుటేట్ అయింది. పరివర్తన చెందుతున్న కరోనా వైరస్ మీద మనం కనుగొన్న వ్యాక్సిన్‌లు పనిచేయగల సామర్థ్యం రోజులు గడుస్తున్నకొద్దీ క్షీణిస్తుంది. ఈ విషయం ఇటీవల జరిపిన అధ్యయనంలో వెల్లడైంది. ఇందుకు రెండు దిశల్లో మన ప్రయత్నాలు ముమ్మరం కావడం అవసరమని అభిప్రాయపడ్డారు. కరోనా వైరస్ విస్తరించకుండా, ఒకరినుండి మరొకరికి వ్యాప్తిచెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను మరింత పకడ్బందీగా పాటించడంతోబాటు, పరీక్షలు విస్తృతంగా కొనసాగించి ఇన్‌ఫెక్షన్ సోకినవారిని వెంటనే వేరు చేసి వైద్యం అందించడం అవసరం. సాధ్యమైనంత త్వరగా అందరికీ వ్యాక్సిన్ అందుబాటు లోకి తేవడం. కరోనాను పూర్తి స్తాయిలో అంతమొందించడానికి మరిన్ని పరిశోధనలు అవసరమని శాస్త్రవేత్తలు సైతం అంగీకరిస్తున్నారు. అప్పటి వరకు ముందు జాగ్రత్త చర్యలు యధావిధిగా కొనసాగాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రధానంగా దేశంలోని ప్రధాన ఆలయాలను గతేడాది మాదిరిగా మూసేయాలి. కేవలం అంతరంగిక పూజలకే పరిమితం చేయాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇందుకు గట్టి చర్యలు తీసుకోవాలి. దేశంలో కరోనా కేసులు పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్రమత్తం అయ్యింది. మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, సరిహద్దు రాష్ట్రాల జిల్లాల్లో కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహారాష్ట్ర సరిహద్దుల్లోని నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో వైద్యశాఖ అప్రమత్తం అయ్యింది.

ఈ క్రమంలో రాష్ట్రంలో కరోనా టెస్టుల సంఖ్య పెంచాలని, రోజూ కనీసం 50 వేల టెస్టులు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ట్రేసింగ్, టెస్టింగ్, ట్రీటింగ్ పకడ్బందీగా చేయాలని సూచించారు. మహారాష్ట్ర, కర్నాటకలో కేసులు పెరుగుతుండటంతో బార్డర్‌లో ఉన్న నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, జగిత్యాల జిల్లాల మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లతో మాట్లాడారు. ఈ జిల్లాల నుంచి పక్క రాష్ట్రాలకు రాకపోకలు ఎక్కువగా ఉన్నందున అక్కడ టెస్టుల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. జన సాంద్రత ఎక్కువగా ఉన్న హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో వైరస్ వ్యాప్తిపై అలర్ట్‌గా ఉండాలని సూచించారు. స్కూళ్లు, కాలేజీలు, కోచింగ్ సెంటర్లు, ఎగ్జామ్ హాల్స్‌లో కరోనా రూల్స్ పాటించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఇందుకోసం ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌తో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని అధికారులు కోరారు. వ్యాక్సినేషన్ పక్రియ నిరంతరం కొనసాగు తుందని, అందరూ వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా మార్గదర్శకాలు కఠినంగా అమలు చేయబోతున్నారు. ప్రధానంగా ఆలయాలను మూసేయాలన్న ప్రతిపాదనలు వస్తున్నాయి. తిమల, శ్రీశైలం, కాళహస్తి, విజయవాడ కనకదుర్గ ఆలయాలకు భక్తుల రద్దీ పెరుగుతోంది. ఇకపోత యాదాద్రి , వేములవాడ, కొమురవెల్లి ఆలయాలను కూడా అదుపు చేయాల్సి ఉంది. ఈ ఆలయాలను మూసేస్తేనే మంచిదనే అభిప్రాయాలు వస్తున్నాయి.

కొవిడ్ వ్యాక్సిన్ తీసుకున్న మంత్రి ప్రశాంత్ రెడ్డి దంపతులు

హైదరాబాద్, మార్చి 29: రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఆయన సతీమణి నీరజా రెడ్డి సోమవారం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో కొవిడ్ వ్యాక్సిన్ తీసుకున్నారు.

కరోనా వైరస్‌ను ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరూ కొవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రజలకు వ్యాక్సిన్ పట్ల అపోహలు అవసరం లేదన్నారు. వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని తెలిపారు.

మంత్రి వెంట నిమ్స్ డైరెక్టర్ మనోహర్, సూపరింటెండెంట్ సత్యనారాయణ, డాక్టర్ గంగాధర్, డాక్టర్ రమేష్ తదితరులు ఉన్నారు.

నాణ్యతలో వనపర్తి వేరుశనగ ముందు

-విత్తన పరిశోధన సంస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు

వనపర్తి,మార్చి29(ఆర్ఎన్ఎ): వనపర్తి జిల్లాలోని వేరుశనగ దేశంలోనే నాణ్యమైన ఉత్పత్తిగా పేరుగాంచింది. అందువల్ల ఇక్కడ జాతీయ వేరుశనగ విత్తన పరిశోధన సంస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖామంత్రి నిరంజన్‌రెడ్డి గతంలో ప్రకటించారు కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, అలంపూర్, వనపర్తి జిల్లాలోమామిడి పంటకు ప్రసిద్ధి అని దీనిని దృష్టిలో ఉంచుకొని కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, ప్రాంతంలో మామిడి ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారు. బీచుపల్లి వద్ద ఉన్న మూతపడిన ఆయిల్ మిల్లును పునరుద్ధరించి, వేరుశేనగ నూనె తయారీ ప్రారంభిస్తామని చెప్పినా అవి ఇంకా కార్యరూపం దాల్చలేదని అంటున్నారు. తెలంగాణలో విద్యుత్తు కష్టాలు శాశ్వతంగా తీరిపోయాయన్నారు. సాగులో సాంకేతిక పరిజ్ఞానాన్ని, వ్యవసాయ అధికారాలు, శాస్త్రవేత్తల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బతకుదెరువు, భద్రతను వ్యవసాయ రంగం కల్పించేలా త్వరలోనే పంట సమూహాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో రైతు రాజు కాబోతున్నాడని అన్నారు. 2022 నాటికి పంట దిగుబడి పెంచి రైతుల ఆదాయాలను రెండింతలు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుండగా, దానికి భిన్నంగా రైతుల ఆదాయాలు పెరిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చర్యలు తీసుకున్నారని మంత్రి వెల్లడించారు. భారీ నీటిపారుదల, చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం, సాగు నీటిరంగాన్ని పటిష్టపరచడం, 24 గంటలు ఉచిత విద్యుత్తు, రైతు బంధు కింద పెట్టుబడి సాయం భూ దస్త్రాల ప్రక్షాళన వంటివన్నీ రైతు ఆదాయాన్ని పెంపొందించేవే అన్నారు. ఉత్పత్తి పెంపు, గిట్టుబాటు ధర, పంటకు డిమాండ్‌ను సృష్టించేందుకు చర్యలు చేపడతామన్నారు.

పెరిగిన వాయు కాలుష్యం.. విద్యా సంస్థల మూసివేత

ఖాట్మాండు, మార్చి 29: నేపాల్‌లో వాయు కాలుష్యం పెరిగింది. దీంతో విద్యా సంస్థలను మూసివేస్తున్నట్లు నేపాల్ ప్రభుత్వం పేర్కొన్నది. ఏప్రిల్ రెండవ తేదీ వరకు విద్యాసంస్థలను మూసివస్తున్నట్లు విద్యా మంత్రిత్వశాఖ ప్రకటించింది. గత కొన్ని రోజుల నుంచి ఖాట్మాండు లోయలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. లోయ ప్రాంతంలో అడవులు అంటుకోవడం వల్ల సమీప నగరంలో ఆ పొగ కమ్ముకుంటోంది. విషపూరితమైన వాయువు ఆకాశమంతా నిండిపోవడంతో.. ప్రజలు శ్వాస పీల్చుకునేందుకు ఇబ్బందిపడుతున్నారు. చాలా మందికి కంటి సమస్యలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి. వాయు వేగం ఎక్కువగా లేకపోవడం వల్ల ఖాట్మాండు లోయలో కాలుష్యం కదలడం లేదని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.గత వారం నుంచి దేశంలో సుమారు వందకుపైగా ప్రాంతాల్లో అడువులు అంటుకున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. దీనికి తోడు వాహన కాలుష్యం, ఇటుక బట్టీలు, నిర్మాణాల నుంచి వస్తున్న కాలుష్యం కూడా తోడవుతున్నట్లు అధికారులు చెప్పారు.

ఉగాదిని పురస్కరించుకుని పిఆర్సీ ప్రకటించాలి: బొప్పారాజు

కాకినాడ,మార్చి29(ఆర్ఎన్ఎ): ఉగాది పండగను పురస్కరించుకుని 11 పీఆర్సీని సీఎం జగన్ ప్రకటిస్తారని రాష్ట్రంలోని ఉద్యోగులంతా ఎదురుచూస్తున్నారని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పారాజు వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం బొప్పారాజు మీడియాతో మాట్లాడుతూ.. పీఆర్సీ ఆలస్యం అయితే ఉద్యోగుల జీతభత్యాల విషయంలో ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు.

పీఆర్సీని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సీ.ఎఫ్.ఎం.ఎస్ మాకు వరమో శాపమో తెలియట్లేదన్నారు.

మా పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ రోజుకి పెన్షన్ అందని పరిస్థితి నెలకొందని చెప్పారు. వందలాది మంది ఉద్యోగులకు రావాల్సిన దాచుకున్న డబ్బులను గత కొంతకాలంగా ప్రభుత్వం నిలిపి వేసిందన్నారు. ఏ ఉన్నతాధికారులకు చెప్పుకుందామన్న ఎవరు మాకు అందుబాటులో లేరన్నారు. ఈ ఆలస్యం వల్ల ఇంట్లో శుభకార్యాలు కూడా వాయిదాలో ఉన్నాయన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులను పిలిపించి సీఎం జగన్ సమీక్ష నిర్వహించాలని బొప్పారాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

సజ్జల ఆరోపణలు అవాస్తవం: అయ్యన్న

విశాఖపట్టణం,మార్చి29(ఆర్ఎన్ఎ): చంద్రబాబుపై సజ్జల రామకృష్ణారెడ్డి అనవసర ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ నేత అయ్యన్నపాత్రుడు మండిపడ్డారు. రైతుల ఆమోదంతో ల్యాండ్ పూలింగ్ చేపడితే..ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందనడం విడ్డూరమన్నారు. రాజధాని నిర్మాణంలో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారంటూ.. రెండేళ్లుగా అంటున్నారే తప్ప ఇప్పటి వరకు నిరూపించలేకపోయారని చెప్పారు. వైసీపీ హయాంలో విశాఖలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందన్నారు. వైసీపీ నేతలకు దమ్ముంటే చర్చకు రావాలి..నిరూపిస్తానని సవాల్ విసిరారు.

నగరాలు ట్రాఫిక్ రద్దీ, కాలుష్య సమస్యల నెలవులా.!

(గ్లోబల్ సిటీ ట్రాఫిక్ ఇండెక్స్ నివేదిక ఆధారంగా)

నగరాలు, మహానగరాల్లో అందమైన వ్యాపార కేంద్ర భవనాలు, ఆకాశ హర్మ్యాలు, విద్యుత్ దీపాల వెలుగులు, ఉరుకులు పరుగుల మానవ జీవితాలతో నిండి ఉంటాయి. ఇలాంటి నగరాల్లో మరో కోణాన్ని ఆవిష్కరిస్తే గాలి కాలుష్యాలు, వాహన హోరుల శబ్దకాలుష్యాలు, పలు రకాల వాహనాల క్యూలు, ట్రాఫిక్ జామ్‌లు, రద్దీ పెరిగి ప్రయాణ ప్రయాసలు లాంటివి సర్వసాధారణంగా కనిపించే సన్నివేశ దృశ్యాలు ప్రత్యక్షం అవుతాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో పట్టణీకరణ పెరిగి నగరాలన్నీ బహు రద్దీ కేంద్రాలుగానే మారిన ఆధునిక అకాలంలో నగర మానవాళి అసౌకర్యాలను అనుభవిస్తూ ఉన్నది. ప్రపంచంలో అత్యధిక రద్దీ కలిగిన నగరాల్లో ప్రథమ స్థానం లాగోస్ (నైజీరియా), 2వ స్థానంలో లాస్ ఏంజలిస్ (అమెరికా) ఆక్రమించాయి. ప్రపంచ ర్యాంకింగుల్లో ఇండియా నగరాల్లో 6వ స్థానంలో ఢిల్లీ, 8వ స్థానంలో కొల్‌కతా, 11వ స్థానంలో ముంబాయ్, 17వ స్థానంలో బెంగుళూరు, 32వ స్థానంలో చెన్నై, 50వ స్థానంలో పూనె, 58వ స్థానంలో హైదరాబాద్, 67వ స్థానంలో గుర్‌గామ్ నగరాలు ఉన్నాయి. గ్లోబల్ ట్రాఫిక్ రద్దీ సూచిక దేశాల జాబితాలో అత్యధిక రద్దీ కలిగిన దేశంగా ప్రథమ స్థానంలో నైజీరియా ఉన్నది. 2వ స్థానాల్లో కోస్టారికా, కెన్యా (3వ), శ్రీలంక (4వ) మరియు బంగ్లాదేశ్ (5వ) తరువాత స్థానాల్లో నిలిచాయి. అధిక రద్దీ దేశాల జాబితాలో 9వ స్థానాన్ని ఇండియా ఆక్రమించింది.

టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్-2020 వివరాల ప్రకారం మాస్కో నగరాన్ని (54 శాతం రద్దీ) అత్యంత రద్దీ గల నగరం (బిజియెస్ట్ సిటీ)గా గుర్తించబడింది. 2వ స్థానంలో ముంబాయ్ (53 శాతం రద్దీ) మరియు 3వ స్థానంలో బగోట-కొలంబియా (53 శాతం రద్దీ) నగరాలను గుర్తించారు. ఈ జాబితాలో భారత నగరాలైన బెంగుళూరు (6వ స్థానం) మరియు న్యూఢిల్లీ (8వ స్థానం) అధిక రద్దీ కలిగిన ప్రపంచ నగరాలుగా విశ్లేషించారు. టామ్‌టామ్ సంస్థ 57 దేశాల 416 నగరాల్లో నిర్వహించిన ట్రాఫిక్ ఇండెక్స్‌లో 2020 సంవత్సరంలో కరోనా విధించిన లాక్‌డౌన్‌ల కారణంగా 26 శాతం నగర రద్దీ తగ్గడం గమనించబడింది. యూరప్‌లో 24 శాతం, నార్త్ అమెరికాలో 40 శాతం మరియు ఆసియాలో 11 శాతం ట్రాఫిక్ రద్దీ తగ్గడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా కరోనా లాక్‌డౌన్ మరియు క్రమశిక్షణ ఫలితంగా 400 నగరాల రద్దీని పరిశీలించగా 387 నగరాల్లో ట్రాఫిక్ రద్దీ తగ్గడం జరుగగా, మిగిలిన 13 నగరాల్లో రద్దీ పెరగడం జరిగింది. ట్రాఫిక్ రద్దీ ఇండెక్స్ సూచికలను పరిశీలించిన నగరాల్లో 207 మహానగరాలు (8 మిలియన్లు మించిన జనాభా) మరియు 209 చిన్న నగరాలు ఉండగా, మహానగరాల జాబితాలో 28 మెగా సిటీలు కూడా ఉన్నాయని గమనించాలి.

ట్రాఫిక్ రద్దీ ఫలితంగా రోడ్డు ప్రయాణం చేసే వారి సమయం వృధా కావడం, వాహన కదలికలు తగ్గడంతో అధిక ఇంధన వినియోగం, ప్రమాదాలు పెరగడం, పర్యావరణ కాలుష్యం పెరగడం, నగరవాసులకు అనారోగ్య కలగడం, వాహన చోదకులపై ఒత్తిడి పెరగడం, వాహనాల పనితీరు తగ్గడం, ఆర్థిక నష్టం లాంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయి. ట్రాఫిక్ రద్దీకి కారణాలుగా అధిక జనాభా, వాహనాల సంఖ్య పెరగడం, సిటీ రోడ్ల దుస్థితి, అస్తవ్యస్త నగరాభివృద్ధి, ప్రైవేట్ వాహనాలు అధికంగా వాడడం, రోడ్లు వెడల్పు లేక పోవడం, వీధిల్లో దుకాణాలు/తోపుడు బండ్లు/చిరువ్యాపారాలు/పండ్ల దుకాణాలు ఏర్పాటు చేయడం, ప్రజారవాణ కోరత ఉండడం మరియు అస్తవ్యస్త రోడ్ల నిర్వహణ, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం లాంటివి వస్తాయి. పట్టణీకరణ పెరుగుట కారణంగా ట్రాఫిక్ మందకోడిగా కదలడం, వాహనాల క్యూ పెరగడం, ట్రాఫిక్ జామ్‌లతో ప్రయాణ సమయం అధికం కావడం, ఆలస్యంగా కార్యాలయాలు/నివాసాలు/విద్యాలయాలకు చేరడం లాంటివి దేశాభివృద్ధికి ఆటంకాలుగా నిలుస్తున్నాయని గమనించాలి. మన నగరాల అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరగాలని, నగర జీవనం కాలుష్యరహితం కావాలని, నగర రద్దీకి మనం కారణం కారాదని ప్రతి ఒక్కరూ ఆత్మవిమర్శ చేసుకుంటూ మసలుకుందాం. మన పట్టణాలు సౌకర్యాలకు మరియు స్వచ్ఛతకు నెలవులు కావాలని కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

యాదాద్రిలో కరోనా కలకలం

భయంతో భారీగా తగ్గిన భక్తుల రాక
బాలాలయంలోనే కొనసాగుతున్న పూజలు

యాదాద్రి,మార్చి29(ఆర్ఎన్ఎ): యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కరోనా ప్రభావం పెరుగుతోంది. దేవస్థానాన్ని కరోనా వైరస్ కలవరం పుట్టిస్తోంది. దీంతో ఆది,సోమవారాల్లో భక్తుల సందడి అంతగా కనిపించలేదు. దర్శన క్యూలైన్లు, ఆలయ తిరువీధులు బోసిపోయి కనిపించాయి. కొండకింద, పట్టణ వీధులు, ఘాట్‌రోడ్డు ప్రాంతాల్లో భక్తుల సంచారం లేక నిర్మానుష్యంగా మారాయి. బ్రహ్మోత్సవాల ఆనంతరం అర్చకులు, అధికారులు కరోనా బారిన పడడంతో బాలాలయంలో అర్జిత సేవలు నిలిపివేశారు. దర్శన క్యూలైన్లను శానిటైజ్ చేస్తున్నారు.

బాలాలయంలో సామూహికంగా భక్తులు చేయించే సుదర్శన హోమం, సువర్ణ పుష్పార్చన, అష్టోత్తర పూజలు, నిత్య తిరుకల్యాణోత్సవం, అలంకార జోడు సేవలను మూడు రోజుల పాటు నిలిపివేసినట్లు ఆలయ అధికారులు ప్రకటించారు. దీంతో స్వామివారికి వచ్చే నిత్యాదాయంలో భారీ వ్యత్యాసం కనిపించింది. సెలవు దినాలు, విశేష దినాల్లో స్వామి వారిని 30నుంచి 40వేల మంది భక్తులు దర్శించుకుంటుండగా, రూ.20లక్షల నుంచి రూ.30లక్షల ఆదాయం వచ్చేది. ఇదిలా ఉండగా, బాలాలయంలో యధావిధిగా నిత్యపూజా కైంకర్యాలు ఆంతరంగికంగా సాగాయి. వేకువజామున సుప్రభాతంతో స్వామి వారిని మేల్కొలిపిన అర్చకులు బాలాలయ కవచమూర్తులను హారతితో కొలిచారు. మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకం, అర్చనలు నిర్వహించి హోమం, నిత్యతిరుకల్యాణోత్సవం ఆస్థానపరంగా ఆగమ శాస్త్ర రీతిలో చేపట్టారు.

అదేవిధంగా కొండపైన రామలింగేశ్వరుడికి, అనుబంధ పాతగుట్ట ఆలయంలో నిత్యపూజా కైంకర్యాలు ఆస్థానపరంగా చేపట్టారు. అయితే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కు తలనీలాలు సమర్పించుకునే కల్యాణ కట్టను మాత్రం కొనసాగించడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటివరకు 60మందికి పైగానే ఉద్యోగులకు కరోనా సోకినట్లు తెలుస్తోంది.

ఈ నెల 25న ఇద్దరు ఉద్యోగులకు పాజిటివ్ రాగా, 26న నలుగురికి, 27న 30 మంది ఉద్యోగులకు పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో అప్రమత్తమైన దేవస్థాన అధికారులు ఆలయ సిబ్బంది, వారి కుటుంబీకులకు రాపిడ్ టెస్టులు చేయాలని జిల్లా వైద్యాధికారిని కోరారు. దీంతో దేవస్థాన తులసికాటేజ్ వద్ద ఆదివారం రాపిడ్ టెస్టులు నిర్వహించారు. దేవస్థాన సిబ్బంది, కుటుంబ సభ్యులు, విలేకరులు మొత్తం 312 మందికి పరీక్ష చేయగా, 38 మందికి పాజిటివ్ వచ్చింది. వీరిలో 30మంది దేవస్థాన ఉద్యోగులు, ఇద్దరు హోంగార్డు సిబ్బంది, ఇద్దరు విలేకరులు కాగా, మరో నలుగురు ఇతరు లు ఉన్నారు. కాగా, మొత్తం నాలుగు రోజుల్లో 68 మంది దేవస్థాన ఉద్యోగులు కరోనా బారిన పడ్డారు. కరోనా పాజిటి వ్ కేసులు పెరుగుతుండటంతో మతపర వేడుకలను ఆంతరంగికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఏప్రిల్ 13న ఉగాది, 18న రామానుజ శంకరాచార్యుల జయంతి, 21న శ్రీరామ నవమి, 27న హనుమన్ విజయో త్సవాన్ని యాదాద్రిలో ఆంతరంగికంగా నిర్వహించనున్నారు. అయితే భక్తులు మాస్కులు ధరించి, భౌతి కదూరం పాటిస్తూ స్వామి వారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. అలాగే వసంతోత్సవాన్ని కొవిడ్-19 నిబంధనలు పాటిస్తూ నిరాడంబరంగా నిర్వహించారు. హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని లక్ష్మీనరసిం హులను పట్టువస్త్రాలు, బంగారు, ముత్యాల అభరణాలు, వివిధ రకాల పుష్పాలతో దివ్య మనోహరంగా ఆ లంకరించి బాలాలయం ఉత్సవ మండపంలో అధిష్టించి లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుల వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య స్వామి వారి వసంతోత్సవ సేవ జరిపించారు.

ఆర్టీసీ బస్సు- వ్యాన్ ఢీకొని నలుగురు మృతి.. 60 మంది గాయాలు

చెన్నై, మార్చి 29: తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు- వ్యాన్ ఢీకొని నలుగురు దుర్మరణం చెందగా.. 60 మందికి గాయాలయ్యాయి.

దిండిగల్ జిల్లా వతలకుండు సమీపంలో బట్లగుండు-దిండిగల్ రహదారిపై సోమవారం మధ్యాహ్నం ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.

థేని నుంచి దిండిగల్‌కు ప్రయాణికులతో వెళ్తున్న టీఎన్ఆర్టీసీ బస్సు, సింగరకోట్టైకి కూలీలతో వెళ్తున్న వ్యాన్ వతలకుండు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి.

ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్‌తోసహా నలుగురు ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. మరో 8 మందికి తీవ్రగాయాలయ్యాయి.

వీరి పరిస్థితి విషమంగా ఉండటంతో హుటాహుటిన మధురైలోని రాజాజీ దవాఖానకు తరలించారు. ప్రమాద సమయంలో వ్యాన్‌లో 15 మంది ప్రయాణిస్తున్నారు.

బస్సులోని ప్రయాణికుల్లో 54 మందికి స్వల్పగాయాలు కాగా క్షతగాత్రులను బట్లగుండు జనరల్ హాస్పటల్‌కు తీసుకెళ్లి ప్రథమ చికిత్స అందించారు.

పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రామనాథస్వామి ఆలయంలో శశికళ పూజలు

చెన్నై, మార్చి 29: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, ఆలిండియా అన్నా ద్రవిడ మున్నేట్ర ఖజగం (ఏఐఏడీఎంకే) ఒకప్పటి అధినేత్రి, స్వర్గీయ జయలలితకు నెచ్చెలి అయిన శశికళ ఇవాళ రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. శశికళతోపాటు ఆమె అభిమానులు, సన్నిహితులు కూడా ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాగా, జయలలిత మరణానంతరం ఆదాయానికి మించిన ఆస్తులు కేసులో జైలుకు వెళ్లిన శశికళ ఇటీవలే బెయిల్‌పై జైలు నుంచి బయటికి వచ్చారు. అయితే, రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నా రాజకీయాల గురించి ఆమె ఇప్పటివరకు ఎలాంటి ప్రస్తావన తీసుకురాలేదు. కాగా, ఇటీవల తమిళనాడు డిప్యూటీ సీఎం ఓ పన్నీర్ సెల్వం మాత్రం శశికళ అన్నాడీఎంకేలో చేరుతానంటే పరిశీలిస్తామని చెప్పారు. కానీ శశికళ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

విజయనగరంలో ఘోర రోడ్డు ప్రమాదం

ఎదురెదురుగా వస్తున్న రెండె బస్సులు ఢీ
ఇద్దరు డ్రైవర్లతో పాటు నలుగురు మృతి
సిఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి..ఘటనపై ఆరా

విజయనగరం,మార్చి29(ఆర్ఎన్ఎ): జిల్లాలో సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్నరెండు ఆర్టీసీ బస్సులు ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు డ్రైవర్లతో సహా నలుగురు మరణించారు. విజయనగరం రూరల్ సుంకరపేట వద్ద విశాఖ-విజయనగరం జాతీయ రహదారిపై సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుదెరుగా వస్తున్న రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు ఆర్టీసి డ్రైవర్లతో పాటు మరో ఇద్దరు ప్రయాణికులు మరణించారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డు ప్రక్కన ఉన్న డంపిగ్ యార్డ్ లోని చెత్తకు నిప్పు పెట్టటంవల్ల ఆ ప్రాంతంమంతా దట్టంగా పొగ అలుముకుంది. దీంతో ఎదురుకుండా వచ్చే వాహోనాలు కనపడకపోవటంతో ఈప్రమాదం జరిగినట్లు స్థానికులు చెపుతున్నారు. ర్టీసి బస్సులు ఢీకొట్టిన క్రమంలో ?.ఒక బస్సు వెనుకగా వస్తున్న సిలిండర్ల లారీ కూడా ఆర్టీసి బస్సును ఢీ కొట్టింది. అయితే సిలిండర్ల వల్ల ఎటువంటి ప్రమాదం జరగకపోవటంత

చెన్నై ఆస్పత్రిలో రోజాకు శస్త్ర చికిత్స

చెన్నై,మార్చి29(ఆర్ఎన్ఎ): నగరి ఎమ్మెల్యే రోజా శస్త్రచికిత్స చేయించుకున్నారు. చెన్నైలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేరిన రోజాకు రెండు మేజర్ ఆపరేషన్లు జరిగాయి. ఫైబ్రాయిడ్ ఆపరేషన్లు జరిగాయని అంటున్నారు. ఐసీయూ నుంచి సోమవారం వార్డుకు తరలించారు డాక్టర్లు. అయితే రోజా ప్రస్తుతం కోలుకుంటున్నారని రెండు వారాల పాటు విశ్రాంతిలో ఉండనున్నారని తెలిపారు ఆమె భర్త సెల్వమణి. అభిమానులు ఎవరూ హాస్పిటల్‌కు రావొద్దని ఆడియో టేప్ రిలీజ్ చేశారు.

పకోడిబండిని కారుతో ఢీకొన్న దుర్మార్గుడు

-ప్రమాదంలో బాలుడు మృతి

కాకినాడ,మార్చి29(ఆర్ఎన్ఎ): తూర్పుగోదావరి కిర్లంపూడి మండలంలోని వీరవరంలో దారుణం చోటుచేసుకుంది. వీరబాబు అనే వ్యక్తి మద్యం మత్తులో వీరంగం సృష్టించాడు. ఆదివారం రాత్రి సమయంలో పకోడి బండి వద్ద స్వల్ప వివాదం చోటుకోవటంతో వీరుబాబు ఆ పకోడి బండిని కారుతో ఢీకొట్టాడు. ఈ ఘటనలో బండి వద్ద ఉన్న తండ్రీ కొడుకులు శివ, ఏసులకు గాయాలు అయ్యాయి. శివను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా మృతి చెందాడు. పదో తరగతి చదువుతున్న శివ తండ్రికి వ్యాపారంలో బండి వద్ద సహాయంగా ఉంటున్నాడని తెలుస్తోంది. బాలుడు మృతి చెందడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వీరవరం గ్రామానికి పోలీసులు భారీగా చేరుకున్నారు.

ముగిసిన బద్వేల్ ఎమ్మెల్యే వెంకటసుబ్బయ్య అంత్యక్రియలు

అధికారల లాంఛనాలతో నిర్వహించిన ప్రభుత్వం

కడప,మార్చి29(ఆర్ఎన్ఎ): బద్వేల్ శాసన సభ్యులు డాక్టర్ వెంకట సుబ్బయ్య అంత్యక్రియలు ముగిసాయి. కటుఉంబ సభ్యులు, పార్టీ శ్రుణులు ఆయన అంతియమాత్రలో పాల్గొని నివాళి అర్పించారు. అధికార లాంఛనాలతో ఎమ్మెల్యే అంత్యక్రియలు జరిగాయి. ఆయన అంత్యక్రియల్లో పెద్ద ఎత్తున వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే నివాసం ఉంటున్న కో ఆపరేటివ్ కాలనీలోని వందన అపార్ట్‌మెంట్ నుంచి అంతిమయాత్ర మొదలైంది. ఈ అంతిమయాత్ర ఇందిరానగర్ సమీపంలోని నర్సింగ్ కాలేజీ పక్కనున్న ఎమ్మెల్యే వ్యవసాయ పొలం వరకు సాగింది. ఎమ్మెల్యే మృతికి సంతాపంగా పోలీసులు మూడు రౌండ్లు గాల్లోకి కాల్పులు నిర్వహించారు. ఎమ్మెల్యే అంత్యక్రియలకు డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, సుధీర్ రెడ్డి, అన్నా రాంబాబు, మేయర్ సురేష్ బాబు, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు ఆకెపాటి అమర్నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ హరికిరణ్, ఎస్పీ అన్బురాజన్ పాల్గొన్నారు.

దిశ పెట్రోలింగ్ వాహనాలు ప్రారంభించిన ఎస్పీ

గుంటూరు,మార్చి29(ఆర్ఎన్ఎ): దిశ పెట్రోలింగ్ వాహనాలను గుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్నీ ప్రారంభించారు. మహిళలు, విద్యార్థినుల భద్రత లక్ష్యంగా పెట్రోలింగ్ వాహనాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో 64 దిశ పెట్రోలింగ్ వాహనాల కేటాయించారు. ఈవ్ టీజింగ్, వేధింపులు వంటి ఆపద సమయాల్లో దిశ పెట్రోలింగ్ సిబ్బంది అండగా ఉండనుంది.

చిన్నారులతో కలసి హోళీ వేడుకల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్,మార్చి29(ఆర్ఎన్ఎ): నగరంలోని బోయిన్‌పల్లిలో తన నివాసంలో జరిగిన హోలీ వేడుకల్లో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. తన నివాసం వద్ద ఉండే చిన్నారులతో కలిసి ఆయన హోలీ సంబరాలు జరుపుకున్నారు. చిన్నా పెద్ద బేదం లేకుండా ప్రతి ఒక్కరూ సంబరాలను జరుపుకున్నారు. చిన్నారులు రంగులలో తేలియాడుతూ పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. కరోనా నిబంధనలను దృష్టిలో ఉంచుకొని కొద్దిసేపు మాత్రమే మంత్రి వేడుకలలో పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా కరోనా నియమ నిబంధనలలో భాగంగా పండుగలపై నిషేధం విధించిన నేపథ్యంలో హోలీ ఆడుతున్న ఆ చిన్నారులతో కలిసి ఫోటో దిగి ఇంట్లోకి వెళ్లిపోయారు. చిన్నారులకు రాష్ట్ర ప్రజలకు కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని మాస్కు ధరించి భౌతిక దూరాన్ని పాటించాలని మంత్రి మల్లారెడ్డి విజ్ఞప్తి చేశారు.

నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సీఎంను కలుస్తా

-రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

రాజన్న సిరిసిల్ల, మార్చి 29: (నేటినిజం ప్రతినిధి):రీడిజైన్లతో జలాశయాల సామర్థ్యం పెంచి బీడు భూములకు గో దావరి జలాలను అందించిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. వేములవాడలోని ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు సంగీత నిలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఎల్లంపల్లి ఎత్తిపోతల పథకంలో సూరమ్మ చెరువు ఆనాటి పాలకుల ఆలోచనలో చివరి ట్యాంకు అని గుర్తు చేశారు. సూరమ్మ చెరువు పనుల్లో నిర్లక్ష్యం అంటూ కాంగ్రెస్, బీజేపీ నాయకుల అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. అప్పటి ఇరిగేషన్‌శాఖ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు, ఎంపీగా తాను సూరమ్మ చెరువు ద్వారా మరింత ఆయకట్టును పెంపొందించాలని ఆకాంక్షిస్తూ సీఎం కేసీఆర్‌ను కలిసి పొడిగించామన్నారు. గోదావరి నదిపై కర్ణాటక, మహారాష్ట్రల్లో అనేక ప్రాజెక్టుల నిర్మాణంతో ఎస్సారెస్పీ నిండలేని పరిస్థితి ఉండేదన్నారు. వరదకాలువలకు సూరమ్మ చెరువు ద్వారా ఎత్తిపోతలతో కథలాపూర్, మేడిపల్లి గ్రామాల రైతులకు సాగునీరు అందించేందుకు రీడిజైన్ చేశారని తెలిపారు. కుడి, ఎడమకాలువల ద్వారా మరింత ఆయకట్టు పెరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను మళ్లించి అనేక బీడు భూములకు ఎత్తిపోతల ద్వారా సాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. చందుర్తి మండలంలోని వరదకాలువల నిర్మాణంలో అనేక భూ సమస్యలు వచ్చినప్పటికీ అధిగమించి పనులను వేగవంతం చేశామని పేర్కొన్నారు.

నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం

శ్రీరాజరాజేశ్వర జలాశయం నిర్వాసితుల సమస్యలన్నింటినీ త్వరలోనే సీఎం కేసీఆర్ వద్దకు వెళ్లి పరిష్కరిస్తామన్నారు. శ్రీరాజరాజేశ్వర జలాశయం ముంపు గ్రామాల్లో 2008లోనే అనేక పొరపాట్లు జరిగి సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు. 95శాతం వాటిని పరిష్కరించడమే కాకుండా ఆర్‌అండ్‌ఆర్ కాలనీల ద్వారా అనేకమంది నిర్వాసితులు స్థిరపడ్డారని తెలిపారు. ఇప్పటికే స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ కృష్ణభాస్కర్‌కు సమస్యలను వివరించామని, భూసేకరణ విభాగానికి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌ను కూడా ప్రభుత్వం కేటాయించిందన్నారు. మంత్రి కేటీఆర్ నియోజకవర్గంలోనూ ముంపు గ్రామాలు ఉన్నందున ఆయనతో కలిసి పరిష్కారం చేస్తామన్నారు. అయినప్పటికీ ఇండ్లు మునిగి, భూములు కోల్పోయిన వారి సమస్యలున్నందున ఇరిగేషన్‌శాఖ మంత్రిగా ఉన్న సీఎం కేసీఆర్ వద్దకు వెళ్లి అన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. 18 ఏండ్లు నిండిన వారికి ఇప్పటికే రూ.3.50 కోట్లు చెల్లించామని, మిగతావారికీ పరిహారం అందిస్తామని చెప్పారు.

ప్రజాసేవలో చెన్నమనేని కుటుంబం

స్వాతంత్ర్య ఉద్యమం నుంచే ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పనిచేసేది చెన్నమనేని కుటుంబమని వినోద్‌కుమార్ అన్నారు. దివంగత చెన్నమనేని రాజేశ్వర్‌రావు స్వాతంత్ర్య ఉద్యమకారుడిగా, ఈ ప్రాంత రైతాంగానికి దున్నేవాడికి భూమి దక్కాలని పోరాటం చేశారని గుర్తు చేశారు. చెన్నమనేని రమేశ్‌బాబు 2009 నుంచి ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. కరోనా పరిస్థితుల నేపథ్యంలో ఆయన జర్మనీలో ఉండాల్సి వచ్చిందని వివరించారు. 2009లో అప్పటి నిబంధనల ప్రకారం పౌరసత్వం పొందారని, వివాదం కోర్టు పరిధిలో ఉన్నందున రాద్ధాంతం చేయడం సరైంది కాదన్నారు. వేములవాడలో ఉప ఎన్నికలు వస్తే తాను పోటీచేస్తానంనే వార్తలు అవాస్తవమని ఖండించారు. వ్యాక్సినేషన్ చేయించుకున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు త్వరలో వేములవాడకు వస్తారని వివరించారు. సమావేశంలో రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్లు న్యాలకొండ అరుణ, దావ వసంత, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, టీఆర్ఎస్ జిల్లా సభ్యత్వ ఇన్‌చార్జి కర్ర శ్రీహరి, ఎంపీపీలు బూర వజ్రమ్మ, చంద్రయ్యగౌడ్, జగిత్యాల జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, జడ్పీటీసీ సభ్యులు మ్యాకల రవి, యేస వాణి, ఏఎంసీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, న్యాలకొండ రాఘవరెడ్డి, రామతీర్థపు రాజు, పుల్కం రాజు, జడల శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న కరోనా కేసులతో అప్రమత్తం

మహారాష్ట్రకు రాకపోకలు నిలిపివేయండి

ప్రజలను హెచ్చరించిన అధికారులు

నిజామాబాద్/ ఆదిలాబాద్,మార్చి29(ఆర్ఎన్ఎ): మహారాష్ట్రలో కరోనా ఉధృతి నేపథ్యంలో నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కేంద్రంతోపాటు వివిధ ప్రాంతాల నుంచి మహారాష్ట్రకు బస్సులు, రైళ్లు నడుస్తున్నాయి. వ్యాపారాలు, బంధువుల ఇళ్లకు, శుభకార్యాలకు వస్తుంటారు. మహారాష్ట్ర లో కరోనా ఉధృతి బాగా ఉండడంతో పక్క రాష్ట్రానికి పోయివచ్చిన వారి నుంచి వైరస్ సోకే ప్రమాదం పొంచి ఉంది. మహారాష్ట్ర నుంచి వచ్చిన వారు బయట ఇష్టానుసారంగా తిరుగు తుండడంతో కరోనా విస్తరించే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. సరిహద్దు ప్రాంతాలకు చెందిన గ్రామాలకు చెందిన వారు మహారాష్ట్రకు వెళ్లవద్దని సూచిస్తున్నారు. మహారాష్ట్రకు పోయివచ్చిన వారు హోం ఐసోలేషన్‌లో ఉండాలని, వ్యాధి లక్షణాలు కనపడితే నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని కోరుతున్నారు. ఇరుజిల్లాలు మహారాష్టరకు సరిహద్దుల్లో ఉన్నాయి. ఈ రెండు జిల్లాల వాసులు తరచూ ఇక్కడి నుంచి సరిహద్దు మహారాష్ట్రకు వెళుతుంటారు. నిత్యవాసరాలు మొదలు వ్యాపార లావాదేవీలు చేస్తుంటారు. ఇప్పుడు మహారాష్ట్రలో కరోనా మరోమారు కల్లోలం సృష్టిస్తోంది. దీంతో అక్కడికి వెళ్లవద్దని సూచిస్తూ.. సరిహద్దులో ఉన్న ప్రభావిత గ్రామాల్లో పకడ్బంది చర్యలు చేపట్టారు. కలెక్టర్లు వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి కరోనా నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలను చర్చించారు. బాధితులను ప్రాథమిక దశలో గుర్తించి వారికి చికిత్సలు అందించడానికి అధికారులు చర్యలు చేపట్టారు.ఈ రెండు జిల్లాల్లో నాలుగైదు రోజులుగా రోజూ 35 నుంచి 40 కేసులు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో నిత్యం 2 వేల మందికి నిర్ధారణ పరీక్షలు చేయాలని అధికారులు నిర్ణయించారు. మహారాష్ట్ర నుంచి వచ్చిన వారు హోం ఐసోలేషన్‌లో ఉండేలా చర్యలు చేపడుతున్నారు. ఆదిలాబాద్ పట్టణంలో కేసులు పెరుగుతుం డడంతో రెండు మొబైల్ వాహనాలను ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ రెండు జిల్లాల్లో ఇటీవల కరోనా కేసులు పెరుగతున్నవి. మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. ఆదిలాబాద్ కలెక్టర్ సిక్తా పట్నాయక్ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి వైరస్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. జిల్లాలో రోజురోజుకూ కరోనా కేసులు పెరుగుతున్నందున అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. జైనథ్, బేల, తాంసి, తలమడుగు, గాదిగూడ మండలాల్లోని సరిహద్దున ఉన్న 71 ప్రభావిత గ్రామాలను గుర్తించి ప్రజలకు కరోనా నివారణలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా రోజూ 2 వేల ర్యాపిడ్ పరీక్షలు చేయాలని నిర్ణయించారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో వైరస్ ప్రభావం ఎక్కువగా ఉన్నందున రెండు మొబైల్ వాహనాలను ఏర్పాటు చేసి పరీక్షలు చేస్తున్నారు. పాజిటివ్ కేసులు నమోదైన ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రజలు తప్పనిసరి మాస్కులు ధరించాలని, భౌతికదూరం పాటించాలని అధికారులు కోరుతున్నారు. వ్యాపారులు తమ దుకాణాల్లో కరోనా నివారణలో భాగంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో కరోనా ప్రబలకుండా విస్తృతంగా అవగాహన నిర్వహిస్తున్నారు. మహారాష్ట్ర పోయివచ్చిన వారు బయట తిరగకుండా హోం ఐసోలేషన్‌లో ఉండేలా చూస్తున్నారు. ఇందుకు ఆయా గ్రామాల సర్పంచ్‌ల సహకారం తీసుకుంటున్నారు. ప్రజలు కొవిడ్ నివారణకు సహకరించాలని, కరోనా నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. ఇకపోతే సరిహద్దు గ్రామాల్లోనే కాకుండా నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని పలుచోట్ల కరోనా పాజిటివ్ కేసులు వెలుగు చూస్తున్నాయి. దీంతో మరోసారి అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. నెల రోజుల క్రితం మహారాష్ట్రలో కరోనా కేసులు రావడంతో వైద్యఆరోగ్యశాఖ అప్రమత్తమై సరిహద్దులో పరీక్షలు నిర్వహించింది. పెద్దగా పాజిటివ్ కేసులు రాకపోవడంతో రెండు రాష్ట్రాల సరిహద్దులోని సాలూరా చెక్‌పోస్ట్ వద్ద తప్ప మిగతా సరిహద్దు ప్రాంతాల్లో కరోనా పరీక్షలు నిర్వహించలేదు. నాలుగైదు రోజులుగా ఉమ్మడి జిల్లాకు ఆనుకొని ఉన్న మహారాష్ట్రలోని పట్టణాల్లో కరోనా కేసులు అనూహ్యంగా పెరిగాయి. మహారాష్ట్రలోని దెగ్లూర్‌లో ఐదు రోజులుగా కరోనా నేపథ్యంలో బంద్ నిర్వహిస్తున్నారు. జిల్లాలోని పలుచోట్ల మరాఠాల కాంటాక్ట్‌ల ఫలితంగా కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్నాయని వైద్యశాఖ అధికారులు అనుమానిస్తున్నారు. వ్యాక్సినేషన్ కార్యక్రమం తప్ప కొవిడ్ పరీక్షలు తగ్గిపోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకున్న వైద్య ఆరోగ్యశాఖ వెంటనే కొవిడ్ పరీక్షల కోసం దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు లక్ష్యాలను నిర్దేశించింది.

సాదాసీదాగా టిడిపి ఆవిర్భావ వేడుకలు

కరోనాతో నిరాడంబరంగా కార్యక్రమాలు

పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే వరకు పోరాడాలన్న చంద్రబాబు

ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళి అర్పించిన నేతలు

విజయవాడ,మార్చి29(ఆర్ఎన్ఎ): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో టీడీపీ 40 ఏళ్ల ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. కరోనా కారణంతో నిరాడంబరంగా వేడుకులను ఎక్కడిక్కడే జరిపారు. టీడీపీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ కార్యకర్తలు, నేతలు, అభిమానులకు అధినేత చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలియాజేశారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ... కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్ వంటి దేశభక్తుల స్ఫూర్తిగా మహాశయుడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యకర్తలకు, నేతలకు, అభిమానులకు శుభాకాంక్షలు! తెలుగువారందరూ ఆత్మగౌరవంతో, సమసమాజానికి బాటలు వేస్తూ, తెలుగునేల ఘనతను ప్రపంచ నలుదిక్కులా చాటేలా... అభివృద్ధిపథంలో దూసుకుపోవాలన్న ఎన్టీఆర్ ఆశయాలను సాధించేందుకు, ప్రజలకు అసలైన రామరాజ్యాన్ని అందించే దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతీ ఒక్కరికీ తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేశారు. తెలుగుజాతికి 40 ఏళ్ల అండ ..తెలుగుదేశం జెండా అని తెలిపారు. తెలుగుదేశం బలం, బలగం వెన్నుచూపని కార్యకర్తలు, నాయకులే అని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తోన్న టీడీపీ కుటుంబసభ్యులందరి సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. కష్టపడి పనిచేస్తున్న ప్రతీ ఒక్కరి శ్రమనీ గుర్తించి మరీ గౌరవిస్తామన్నారు. కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేకంగా ఓ విభాగం నడుపుతున్న దేశంలోని ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమే అని లోకేష్ చెప్పుకొచ్చారు. విజయవాడ నగరంలోని కేశినేని భవన్‌లో టీడీపీ 40వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కేశినేని శ్వేత... ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల సమర్పించి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో కేశినేని శ్వేతతో పాటు టీడీపి కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు. కార్యకర్తలందరూ ఏకతాటిగా ముందుకు వెళితే తెలుగుదేశానికి పూర్వవైభవం ఖాయమని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే రామ్మోహన్, కార్పొరేటర్ శ్వేత ఘనంగా నివాళులర్పించారు. అనంతర ంరామ్మోహన్ మాట్లాడుతూ ప్రతిఒక కార్యకర్త తెలుగుదేశం పార్టీ మళ్లీ తిరిగి అధికారంలోకి తీసుకువచ్చేంత వరకు ఎవరూ నిద్రపోకూడదని...అందుకు క్షేత్రస్థాయి నుంచి ప్రతి కార్యకర్త కూడా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తరువాతే పేదవాళ్లకు, బలహీనవర్గాలకు ఒక దారి దొరికిందన్నారు. దాని ఫలితాలే ఇప్పటి వరకు అందరూ అనుభవిస్తున్నారని తెలిపారు. మొదటి నుంచి పార్టీలో అనేక మంది వలస వెళ్లారు.. వచ్చారన్నారు. కె.ఆర్. నారాయణ్, అబ్దుల్ కలాం వంటి ఆదర్శవంతులను రాష్ట్రపతులను చేయటంలో పాత్ర కూడా తెలుగుదేశం పార్టీయే అని గద్దె రామ్మోహన్ తెలిపారు.

బలమైన అభ్యర్థి కోసం బిజెపి కసరత్తు

నేడు ప్రకటించే అవకాశం ఉందన్న పార్టీ నేతలు

కెసిఆర్ అసెంబ్లీని ఎన్నికల సభగా మార్చారన్న రఘునందన్

హైదరాబాద్,మార్చి29(ఆర్ఎన్ఎ): నాగార్జునసాగర్ బీజేపీ అభ్యర్థిని ఆ పార్టీ సోమవారం ప్రకటించనుంది. టీఆర్ఎస్‌ను తట్టుకునే ఆర్థికంగా బలమైన అభ్యర్థికే బీజేపీ టికెట్ ఇవ్వనుంది. హుజూర్‌నగర్ ఉపఎన్నిక అనుభవం దృష్ట్యా ఆర్థికంగా బలమైన అభ్యర్థిపై కమలనాథులు దృష్టి సారించారు. ఆశావాహుల జాజితాలో కడారి అంజయ్య యాదవ్, నివేదితారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రవి నాయక్‌లు ఉన్నారు. ఆర్థికంగా బలవంతులైన నివేదితారెడ్డి, అంజయ్య యాదవ్‌ల మధ్యనే ప్రధాన పోటీ ఉన్నట్లు సమాచారం అంజయ్య యాదవ్ కోసం సాగర్ ఉపఎన్నిక ఇన్చార్జ్ సంకినేని వెంకటేశ్వరరావు పట్టుబడుతున్నారు. టీఆర్ఎస్‌ను అన్ని రకాలుగా ఎదుర్కొనే సత్తా తనకే ఉందని అంజయ్య యాదవ్ అంటున్నారు. అయితే అభ్యర్థి ఎంపికపై బండి సంజయ్ పార్టీ సీనియర్ల అభిప్రాయానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీ సీనియర్లు సూచించిన అభ్యర్థి పేరును జాతీయ నాయకత్వానికి పంపారు. సోమవారం సాయంత్రం అభ్యర్థిని ప్రకటించనున్నారు. కాగా నామినేషన్ దాఖలు చేయటానికి ఒక్కరోజు(మంగళవారం) మాత్రమే సమయం ఉంది. మరోవైపు నివేదితారెడ్డి ఇప్పటికే నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే తెలంగాణ శాసనసభను ఎన్నికల ప్రచార సభగా సీఎం కేసీఆర్ మార్చారని బీజేపీ ఎమ్మెల్యే రఘునందనరావు పేర్కొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కార్పోరేషన్ ఎన్నికల కోసమే వరంగల్‌కు రూ.250 కోట్లు, ఖమ్మానికి రూ.150 కోట్ల నిధులు ఇచ్చారని ఆరోపించారు. వరంగల్‌లో బీజేపీ గెలవబోతోంది కాబట్టే.. టీఆర్ఎస్‌కు కోచ్ ఫ్యాక్టరీ గుర్తొచ్చిందన్నారు. బయ్యారం ఉక్కు, కోచ్ ఫ్యాక్టరీపై పార్లమెంట్‌లోనే కేంద్రమంత్రులు సమాధానం చెప్పారని రఘునందనరావు పేర్కొన్నారు. హోలియాలో డిగ్రీ కళాశాల ఏర్పాటు రాజకీయం కానప్పుడు.. తమిళనాడులో పసుపు బోర్డు ఏర్పాటు కూడా రాజకీయం కాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా కేసీఆర్ భజన కోసం అసెంబ్లీని వాడుకున్నారని రఘునందనరావు విమర్శించారు. దుబ్బాక సమ్యలపై మాట్లాడుతుంటే మైక్ కట్ చేయటాన్ని ఖండిస్తున్నానన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీ సభ్యుడిని కూడా బీఏసీ సమావేశానికి పిలవాలని డిమాండ్ చేశారు. గత సభలో ఒక్కో ఎమ్మెల్యే ఉన్న సీపీఎం, సీపీఐకి కూడా అసెంబ్లీ ఆవరణలో గది ఇచ్చినప్పుడు ఇద్దరు సభ్యులున్న బీజేపీకి ఎందుకివ్వరని రఘునందనరావు ప్రశ్నించారు.

ఘనంగా హోలీ సంబురాలు

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 28: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పలు వీధుల్లో ప్రజలు హోలీ వేడుకలను జరుపుకున్నారు. సోమవారం హోలీ సెలవు కావడంతో ఆదివారం కొన్ని వీధుల్లో మాత్రమే హోలీ సంబురాలు జరుపుకొన్నారు. నాగర్‌కర్నూల్ బీజేపీ కార్యాలయం వద్ద మహిళా మోర్చా ఆధ్వర్యంలో హోలీ సంబురాలను ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరు జానకి, రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి రోజారమణి, రాష్ట్ర మహిళా మోర్చా సభ్యురాలు దొడ్ల రాధారెడ్డి, జనరల్ సెక్రటరీ అపర్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొండా మణెమ్మ, మహిళా మోర్చా ఉపాధ్యక్షురా లు ఇందిర, జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్ల రాజవర్ధన్‌రెడ్డితోపాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..బిజినేపల్లి, మార్చి 28 : మండలంలోని ఆయా గ్రామాల్లో హోలీ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పా లెం, బిజినేపల్లి, మంగనూర్ తదితర గ్రామాల్లో హోలీ ఉత్సవాలను ఘనంగా జరుపుకొన్నారు.

చారకొండలో..చారకొండ, మార్చి 28: మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామాల్లో యువకులు, మహిళలు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. శేరిఅప్పారెడ్డిపల్లి, చారకొండ, మర్రిపల్లి, తుర్కలపల్లి, సిరుసనగండ్ల తదితర గ్రా మాల్లో డప్పులు కొడుతూ వేడుకలు జరుపుకొన్నారు.

తాడిపత్రి ప్రజలకు రోజూ నీరందిస్తా-చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి

అనంతపురం,మార్చి29(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో 75 మున్సిపాలిటీలలో 74 వైసీపీ కైవసం చేసుకుందని.. తాడిపత్రిలో మాత్రం తనను నమ్మి టీడీపీని గెలిపించినందుకు తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తాడిపత్రి ప్రజలకు రోజూ ఒక్కపూట పుష్కలంగా నీరు అందిస్తానన్నారు.

పట్టణంలో మంచినీటి సమస్య రాకుండా చేయడమే తన ప్రథమ కర్తవ్యమన్నారు.వైసీపీ నాయకులు సోషల్ మీడియాలో జేసీ జోకర్ అనడం తనకు బాధ వేస్తోందన్నారు. మీరు చిరు వ్యాపారులతో రుసుము వసూలు చేయడం నిజం కాదా? అని ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. చిరు వ్యాపారులు ఎవ్వరూ ఒక రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఎవరైనా అడిగితే తనకు పిర్యాదు చేయాలని తెలిపారు. కరోనా మళ్ళీ విజృంభిస్తుండడంతో అందరూ మాస్కులు ధరించాలని.. సామాజిక దూరం పాటించాలని జేసీ ప్రభాకర్ రెడ్డి సూచించారు.

బడుగు వర్గాలకు అండగా నిలిచిన టిడిపి

-ఆవిర్భావ వేడుకల్లో పరిటాల శ్రీరామ్

అనంతపురం,మార్చి29(ఆర్ఎన్ఎ): టిడిపి ఆవిర్భావ వేడుకుల జిల్లాలో సాదాసీదాగా నిర్వహించారు. కరోనాత కేవలం జెండ ఆవిష్కరణలకే పరిమితం అయ్యారు. ఈ సందర్భంగా అనంతపురం రాప్తాడులో దివంగత పరిటాల రవి, మాజీ మంత్రి పరిటాల సునీతల కుమారుడు శ్రీరామ్ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపకులు ఎ

వసంతాన్ని ఆహ్వానించే హోళీ

హైదరాబాద్,మార్చి29(ఆర్ఎన్ఎ): వసంతం మొదలయ్యే ముందు జరుపుకునే హోళీ పండుగకు చాలా ప్రాధాన్యత ఉంది. ప్రపంచవ్యాప్తంగా హిందువులు, నేపాల్ దేశస్థులు ఈ హోలీని జరుపుకుంటారు. హిందూ కేలండర్ ప్రకారం ఫాల్గుణ పౌర్ణిమ రోజున ఈ రంగుల పండుగను హోళీగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. హిందూ పురాణాల ప్రకారం ఈ హోలీ జరుపుకోవడం వెనుక ఓ బలమైన కారణమే ఉంది. రాక్షసుల రాజు హిరణ్యకశిపుడి సోదరే ఈ హోలికా. బ్రహ్మదేవుడు ఇచ్చిన వరంతో హిరణ్యకశిపుడిని చంపడం దాదాపు అసాధ్యంగా మారడంతో అతడు అహంభావిగా మారతాడు.

ఆ అహంకారంతోనే స్వర్గంతోపాటు భూమిపై కూడా దాడులు చేస్తుంటాడు. అయితే హిరణ్యకశిపుడి తనయుడు ప్రహ్లాదుడు మాత్రం విష్ణు భక్తుడు. దేవుడిని పూజించడం మానుకోవాలని ప్రహ్లాదునికి ఎన్నిసార్లు చెప్పినా వినక పోవడంతో అతన్ని చంపడానికి హిరణ్యకశిపుడు ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలమవుతాడు. చివరగా తన సోదరి హోలికా ఒడిలో కూర్చోవాల్సిందిగా ప్రహ్లాదుడిని హిరణ్యకశిపుడు ఆదేశిస్తాడు. అగ్ని దహించకుండా హోలికా ఓ వరాన్ని పొందుతుంది. ఆమె ఒడిలో ప్రహ్లాదున్ని కూర్చోబెట్టి అగ్నికి ఆహుతి చేయాలని హిరణ్యకశిపుడు భావిస్తాడు. అయితే ఆ ప్రయత్నమూ విఫలమవుతుంది. ఆ మంటల్లో హోలికా పూర్తిగా కాలిపోయి మరణిస్తుంది. ప్రహ్లాదుడు పొందిన ఈ మోక్షాన్ని, హోలికా దహనమవడాన్ని హోలీగా జరుపుకుంటారు. అందుకే హోలీకి ముందు రోజు హోలికాను దహనం చేయడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే దక్షిణ భారతదేశంలో దీనినే కామదహనంగా వ్యవహరిస్తున్నారు. కృష్ణుడు జన్మించిన మథురలో ఈ హోలీ పండుగను 16 రోజుల పాటు జరుపుకుంటారు. ఉత్తర భారతంలో హోలీ నాడు భంగు అనే మత్తు పానీయాన్ని సేవించడం కూడా ఆనవాయితీగా వస్తున్నది. మన్మథుడి మరణాన్ని కూడా కామదమనంగా భావిస్తారు. మొత్తంగా రకరకాలుగా ఆనవాయితీలు ప్రాంతాన్ని బట్టి ఉన్నాయి. వీటిని ఆచరిస్తూ రంగుల పండగను జరుపుకోవడం వస్తోంది.

పలుచోట్ల పలు కథనాలు ప్రచారం

కామదహనంపై తమిళుల వింత ఆచారం

హైదరాబాద్,మార్చి29(ఆర్ఎన్ఎ): మనిషిని మహానీయుడిగా మార్చే మహ 'కామ దహనం' మహత్తరశక్తి మనస్సుకు ఉంటుంది,ఆ మనస్సుని అధీనంలో పెట్టుకోవడం కేవలం మనిషికే ఉంటుంది'. మనిషిమనస్సును,శరీరాన్ని అధీనంలో పెట్టుకో గలిగిన వారు మనుషులలో మహానీయులౌతారు. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమను దక్షిణాదిలో 'కామ దహనం' అనీ, మన తెలుగువాళ్లు 'కాముని పున్నమ' అని అంటారు. తమిళులు 'కామన పండక్కయ్' అంటారు. అలాగే, 'పంగుని ఉత్తిరమ్' అని కూడా పిలుస్తారు. వాళ్లు అలా పిలవడం వెనుక ఒక కారణం ఉంది. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు చంద్రుడు ఉత్తర ఫల్గుణీ నక్షత్రంలో ఉంటాడు. తమిళంలో ఫల్గుణి కాస్తా 'పంగుని' అయింది. ఉత్తర ఏమో 'ఉత్తిరమ్' అయింది. అలా అక్కడ ఈ పండుగను 'పంగుని ఉత్తిరమ్' అని పిలుస్తారు. వివాహిత స్త్రీలు తమ కుటుంబ సుఖసంతోషాల కోసం, పున్నమి చంద్రుణ్ణి ('రాకా' అంటారు) ఆరాధించడం ఈ పండుగకు మూలం.. ఏటా ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు 'హోళీ'. ఈ పండుగ ఉత్తరాదిలో ఎక్కువ అని చాలామంది అనుకుంటూ ఉంటారు. కానీ, మన తమిళనాడులోని మథురైకీ, హోలీకీ కూడా సంబంధం ఉంది. ఎలాగంటే, మథుర మీనాక్షీ దేవి తపస్సు చేసి, సుందరేశ్వర స్వామిని ఈ ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడే వివాహం చేసుకుందట. అందుకే, ఆ రోజున తమిళనాట దేవాలయాల్లో 'కల్యాణవ్రతం' చేస్తారు. అలాగే.. చెన్నై సమీపంలోని కంచి (కాంజీవరం) పుణ్యక్షేత్రంలో ఫాల్గుణ పూర్ణిమా ఉత్సవం జరుపుతారు. కంచిలో శివుడి పేరు ఏకామ్రనాథుడు. అక్కడ శివుడి అనుగ్రహం కోసం పార్వతీదేవి మామిడిచెట్టు (ఆమ్ర వృక్షం) కింద కూర్చొని తపస్సు చేసిందట. చివరకు శివుడు ప్రసన్నుడయ్యాడని ప్రతీతి. అందుకే ఉత్సవం. ఆ పూర్ణిమ మరునాడైన ఫాల్గుణ కృష్ణ పాడ్యమి నాడు ఆమ్ర పుష్ప భక్షణం (మామిడిపూత తినడం) ఒక ఆచారం. దీని గురించి ధర్మశాస్త్ర గ్రంథం 'స్మృతి కౌస్తుభం' ప్రస్తావించింది.

మథురలో ప్రత్యేక పూజలు

ఎన్నికల ఖర్చులపై ప్రత్యేక దృష్టి

అభ్యర్థులను నీడలా వెన్నాడనున్న పరిశీలకులు
డబ్బు రవాణాపైనా ఇసి దేగకన్ను

న్యూఢిల్లీ,మార్చి29(ఆర్ఎన్ఎ): వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలపై ఇసి ప్రత్యేక దృష్టి సారించింది. అధికారులు ప్రచార సరళిని, అబ్యర్తుల ఖర్చులను నిశితంగా పరిశీలిస్తున్నారు. గతంకన్నా భిన్నింగా ఇప్పుడు ఆయా రాష్ట్రాల్లోని జిల్లాల్లో అధికారులు నిఘా కట్టుదిట్టం చేశారు. ప్రధానంగా ఎన్నికల ఖర్చుపై ప్రత్యేక దృష్టి సారించారు.

నగదు ప్రవాహంపై ఆరా తీస్తున్నారు. అభ్యర్థుల ప్రచారం, నగదు వ్యవహారాలపై ఎన్నికల ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. ఎప్పటికప్పుడు జిల్లాలకు, అక్కడి నుంచి రాష్ట్రానికి నివేదికలు వెళుతున్నాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోటీ చేస్తున్న అభ్యర్థి రూ.70లక్షలకు మించి ఖర్చు చేయడానికి వీలు లేదు.

ఈ నేపథ్యంలో నిత్యం నిఘా ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి ఖర్చు వివరాలపై ఈసారి ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టి సారించింది. డబ్బు చేరవేతపై గట్టి నిఘా పెట్టామని ఎన్నికల అధికారి రజత్ కుమార్ కూడా కమిషన్ అధికారులు చెప్పారు. రషీదులు, రుజువులు దగ్గర పెట్టుకోవాలని సూచించారు. విధించిన పరిమితికి మించి ఖర్చు పెడితే చర్యలు తీసుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు అభ్యర్థుల లెక్కలు తప్పుగా చూపే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రత్యేక బృందాల ద్వారా ర్యాలీలు, బహిరంగ సభలతోపాటు ఇతర కార్యక్రమాలను వీడియో ద్వారా చిత్రీకరిస్తున్నారు. ర్యాలీలు, సభల్లో ఎమ్మెల్యే ఫొటోలు వాడితే ఆ సభకు అయ్యే ఖర్చును అభ్యర్థి ఖాతాలోనే లెక్కిస్తారు.

ప్రచారానికి సంబంధించిన వివరాలను నమోదు చేసేందుకు ఎన్నికల అధికారులు ఎంపి అభ్యర్థులకు ప్రత్యేక రిజిష్టర్‌ను అందజేస్తున్నారు. ఈ రిజిష్టర్‌లో అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చు వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. సామాన్య పౌరులు తమతో రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లవద్దని, అంతకు మించి తరలిస్తే వాటిని సీజ్ చేసి ఆ దాయపు పన్నుల శాఖకు అప్పగించనున్నారు. నగదుకు సంబంధించిన రశీదు, ధ్రువ పత్రాలను చూపించాల్సి ఉంటుంది. కాగా జీరో అకౌంట్స్ ఖాతాలతోపాటు, బ్యాంకుల లావాదేవీలపై కూడా అధికారులు కన్నేశారు.

అనుమానిత వ్యక్తులపై కూడా నిఘా ఉంచేందుకు ప్రజలతో భాగ్యస్వామ్యం అవుతున్నారు. సమాచార వ్యవస్థను మరింత పెంచుకుంటున్నారు. ఇందులో భాగంగా వరనగా గ్రామాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నారు. సాంకేతికతతో కూడిన జియో ట్యాగింగ్ సిస్టమ్‌ను పోలీస్ యంత్రాంగం వినియోగిస్తోంది.

ఎన్నికల వేళ సరిహద్దుల్లో అప్రమత్తం

అసాంఘిక శక్తుల ప్రవేశంపై నిఘా
నాటుసారా అమ్మకాలపైనా కన్ను
పోలీసులకు సవాల్‌గా బెంగాల్ ఎన్నికలు

కోల్‌కతా,మార్చి29(ఆర్ఎన్ఎ): బెంగాల్ ఎన్నికలు వేడెక్కాయి. తొలిదశ ఎన్నికలు ముగిశాయి. ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మిగతా దశల్లో కూడా సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. మమతా బెనర్జీ, బిజెపి ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పోలీసులు కంటిమీద కునుకు లేకుండా పనిచేస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో పోలీసులు బంగ్లా తదితర జిల్లాల్లో నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. ఎన్నికల కార్యకలాపాలపై దృష్టి సారిం చేందుకు ప్రత్యేక నిఘా బృందాలను నియమించారు. ఈ బృందాలు ఎప్పటికప్పుడు జిల్లాను జల్లెడ పడుతున్నాయి. జిల్లాలో సంఘ వ్యతిరేక శక్తులు ప్రవేశించకుండా సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిఘాను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రం బంగ్లా సరిహద్దు ను ఆనుకుని ఉన్నందున అన్ని ప్రాంతాల్లో నిఘా పెంచా మన్నారు. కూంబింగ్ ముమ్మరం చేశామని, సంఘ వ్యతిరేక శక్తులు రాష్ట్రంలోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని పోలీస్ల అధికారులు అన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేయడంతోపాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఎన్నికల్లో మద్యం, నగదు పంపిణీని అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో నాటుసార కేంద్రాలు, బెల్టు దుకాణాలను అరికట్టడంతో పాటు విక్రయాలు జరిపే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఇతరులను కించపరిచేలా మాట్లాడటం, సోషల్ మీడియాలో అభ్యంతకర పోస్టులు పెట్టినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బు అక్రమ రవాణాను నివారించేందుకు నిఘా మరింత పెంచారు. సుదీర సరిహద్దు ప్రాంతం ఉండడంతో పోలీసులకు సవాల్‌గా మారింది.

ఫోటో షూట్‌లో పాల్గొన్న అర్జున్ టెండుల్కర్

చెన్నై,మార్చి29(ఆర్ఎన్ఎ): ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) 2021 సీజన్ సందడి మొదలైంది. ఫ్రాంచైజీలన్నీ రాబోయే సీజన్ కోసం సన్నద్ధమవుతున్నాయి. సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తొలి మ్యాచ్‌లో తలపడబోతున్న ముంబై ఇండియన్స్ తాజాగా ఆటగాళ్ల ఫొటోషూట్ నిర్వహించింది. ముంబై ప్లేయర్లు ఇషాన్ కిషన్, క్రిస్‌లిన్‌తో పాటు కొత్తగా జట్టులోకి వచ్చిన దిగ్గజ క్రికెటర్ సచిన్ తనయుడు అర్జున్ టెండూల్కర్ కూడా షూట్‌లో పాల్గొన్నాడు. ప్రస్తుతం ట్రైనింగ్ నుంచి స్వల్ప విరామం తీసుకున్న రోహిత్ సేన ఫన్ ఫొటోషూట్‌కు హాజరైంది. కెమెరాకు పోజిస్తుండగా తీసిన ఫొటోలను ముంబై ట్విటర్లో షేర్ చేసింది. స్టన్నింగ్ లుక్‌లో అర్జున్ ఉన్న అర్జున్ ఫొటో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. అర్జున్‌కు ఇదే మొదటి ఐపీఎల్ సీజన్ కావడం విశేషం. ఫిబ్రవరిలో జరిగిన వేలంలో అర్జున్‌ను ముంబై రూ.20లక్షలకు కొనుగోలు చేసింది.

శ్రీలంక ఆల్‌రౌండర్ తిసార పెరీరా అరుదైన రికార్డు

-ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు కొట్టిన ప్లేయర్‌గా ఖ్యాతి

కొలంబో,మార్చి29(ఆర్ఎన్ఎ): శ్రీలంక ఆల్‌రౌండర్ తిసార పెరీరా అరుదైన రికార్డు సాధించాడు. ప్రొఫెషనల్ క్రికెట్లో ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు కొట్టిన తొలి శ్రీలంక క్రికెటర్‌గా పెరీరా నిలిచాడు. లిస్ట్ ఏ క్రికెట్‌లో అతడు ఈ ఘనత అందుకున్నాడు. ఎస్ఎల్‌సీ మేజర్ క్లబ్ టోర్నమెంట్‌లో భాగంగా ఆర్మీ స్పోర్ట్స్ క్రికెట్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తిసార..పార్ట్ టైమ్ ఆఫ్‌స్పిన్నర్ దిల్షాన్ కూరే బౌలింగ్‌లో సిక్సర్ల వర్షం కురిపించాడు. దీంతో అతడు 13 బంతుల్లోనే 52 పరుగులు సాధించాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో రెండో అత్యంత వేగవంతమైన అర్ధశతకం ఇదే. 2005లో లంక ఆల్‌రౌండర్ కౌశల్య వీరరత్నె 12 బంతుల్లోనే హాఫ్‌సెంచరీ పూర్తి చేశాడు. 2021లో వెస్టిండీస్ టీ20 కెప్టెన్ కీరన్ పొలార్డ్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో క్రికెటర్ పెరీరానే కావడం విశేషం.

IN THE COURT OF THE XIIth ADDL. CHIEF JUDGE AT: SECUNDERABAD
O.P. NO. 217 OF 2019

Between
B Satya Laxmi
..Petitioner/Petitioner
And
Vagmari Maharudra & others
....Respondent/Respondents

To,
1.Vagmari Maharudra,
s/o Ram Chandar, Major
Occ: Driver,
R/o H.No: 6-14/1, Aliyabad
Shameer Pet Mandal,
Aliabad, R.R.Dist – 500078
....Respondent No.1
2.Sandeep Singh,
s/o Not Known, Major
Block -36, Plot No: 38,
Auto Nagar,
Hayathnagar, R.R.Dist - 500070
.....Respondent No.2

NOTICE

Please take Notice that the Petitioner has filed the above O.P. No. 217/2019 for compensation and the above O.P. is posted to 6-4-2021 at 10.30.A.M. for your appearance either in person or through Advocate. If you are fail to appear on that day this case will be decided in your absence.

(BY ORDER OF THE COURT)

Counsel for Petitioner
G.ASWINI KUMAR
G.VENKAT NAGESEH
ADVOCATES
H.No. 12-11-329
WARASIGUDA
SECUNDERABAD
CELL NO: 9848145873

భార్య ఫిర్యాదుతో రిజిస్ట్రార్‌పై కేసు

నిర్మల్,మార్చి29(ఆర్ఎన్ఎ): బాసర అర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ రంజిత్‌పై కేసు నమోదైంది. రంజిత్‌పై ఆయన భార్య సింధు.. పోలీస్ స్టేషన్‌లో వేధింపుల కేసు పెట్టారు. క్యాంపస్‌లో పలువురితో వివాహేతర సంబంధాలు పెట్టుకుని తనను వేధిస్తున్నాడని సింధు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ నిర్వహిస్తున్నారు

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

నెల్లూరు,మార్చి29(ఆర్ఎన్ఎ): జిల్లాలోని చేజర్ల మండలంలో విషాదం జరిగింది. విద్యుత్ షాక్‌తో మనోజ్ (30) అనే అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన కాకివాయిలో గ్రామంలో చోటు చేసుకుంది. పొలంలో మోటార్‌కు మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి రైతు తూమాటి మనోజ్ మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మనోజ్ మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

ఇక ఇంటికే నేరుగా దేవాలయాల ప్రసాదాలు

తపాలా శాఖ ద్వారా పంపిణీకి ఏర్పాట్లు
మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మార్చి29(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో ప్రముఖ ఆలయాల నుంచి ప్రసాదాలను భక్తుల దగ్గరకు చేరవేసేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు అటవీ, పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం పోస్టల్ శాఖ సేవలు వినియోగించుకుంటామని చెప్పారు. తపాలశాఖ ద్వారా ఇంటికే దేవుళ్ళ ప్రసాదాలు, మొబైల్ యాప్ ద్వారా పూజ సేవలను శనివారం అరణ్య భవన్‌లో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని 10 ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల ప్రసాదాన్ని స్పీడ్ పోస్ట్‌లో రాష్ట్రంలో ఎక్కడికైనా పంపే విధంగా పోస్టల్ శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. ప్రసాదం హోం డెలివరీ కావాలనుకున్న భక్తులు నేరుగా ఏ పోస్ట్ ఆఫీసుకైనా వెళ్లి బుక్ చేసుకోవచ్చని తెలిపారు. పోస్ట్ ఆఫీసులో భక్తులు తమకు నచ్చిన గుడిలో ప్రసాదాలకు రుసుం చెల్లిస్తే, వారి పేరిట ప్రసాదాలను పోస్టు ద్వారా ఇంటికే పంపిస్తారని పేర్కొన్నారు. ఆర్డర్ చేసిన రెండు, మూడు రోజుల్లో ప్రసాదాన్ని స్పీడ్ పోస్టులో భక్తుల ఇంటికి డోర్ డెలివరీ చేస్తారని వివరించారు. దేశ వ్యాప్తంగా 1.60 లక్షల పోస్ట్ ఆఫీస్ ల ద్వారా ఈ సేవలను పొందవచ్చునారు. దీంతో పాటు ఆలయ పూజ సేవల బుకింగ్ లను కూడా తపాల శాఖ ద్వారా అందుబాటులోకి తెస్తున్నామన్నారు. మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్ లో పూజ సేవలను బుక్ చేసుకోలేని వారికోసం పోస్ట్ ఆఫీసులో ఆఫ్ లైన్ ద్వారా ఈ సదుపాయాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి దేవాస్థానం, భద్రచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం, వేములవాడ -శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయం, బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి దేవాస్థానం, కొండగట్టు అంజనేయ స్వామి టెంపుల్, కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం, ఉజ్జయిని మహాంకాళీ ఆలయం, సికింద్రాబాద్ గణెశిష్ టెంపుల్, బల్కంపేట ఎల్లమ్మ-పోచమ్మ టెంపుల్, కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. అదేవిధంగా దేవస్థానాల్లో జరుగు నిత్య ఆర్జిత సేవల్లో ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశము లేని భక్తులు అన్ని సేవలు పరోక్షముగా వారి గోత్ర నామములతో జరిపించడానికి ఆన్ లైన్ సేవలను విస్తరిస్తున్నామని తెలిపారు. దేవాదాయ శాఖలోని మరో 15 ఆలయాల్లో ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నా రు. ఇప్పటికే 22 ప్రసిద్ధ ఆలయ సేవలను మొబైల్ యాప్(ఁం ంఁజ ఈన్నీ ÷తినీ') ద్వారా ఆన్ లైన్ లో అందుబాటులోకి తెచ్చామన్నారు. అన్ని సేవలు పరోక్షముగా వారి గోత్ర నామములతో జరిపించడానికి ఈ మొబైల్ యాప్ ద్వారా ఆన్ లైన్ లో బుక్ చేసుకోవచ్చని చెపారు. ఈ కార్యక్రమం లో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, తెలంగాణ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఎస్. రాజేంద్ర కుమార్, దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ కృష్ణవేణి, హైదరాబాద్ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ పీవీఎస్ రెడ్డి, హైదరాబాద్ పోస్ట్ మాస్టర్ జనరల్ సాగర్ హనుమాన్ సింగ్, డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీస్ ఎస్వీ రావు, తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్‌ను ఎదుర్కోవడంలో విపక్షాలు విఫలం

-అందుకే సాగర్‌లో పోటీ చేయబోతున్నాంఐ మందకృష్ణ

హైదరాబాద్,మార్చి28(ఆర్ఎన్ఎ): సీఎం కేసీఆర్‌ను ఎదుర్కోవటంలో ప్రతిపక్షాలు విఫలమయ్యాయని ఎమార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వ్యాఖ్యానించారు. సీఎం కేసీఆర్ దళితులను మోసం చేసినందునే సాగర్ ఉప ఎన్నికల్లో పోటీచేసున్నామని కృష్ణమాదిగ తెలిపారు. ప్రతిపక్షాలు కేసీఆర్‌తో కుమ్మకు అయ్యాయని ఆరోపణలు ఉన్నాయన్నారు. సాగర్‌లో మహాజన సోషలిస్ట్ పార్టీ అభ్యర్థి పోటీలో ఉంటారన్నారు. డబ్బు, మద్యం పంపిణీ చేయకుండా ఓట్లు అడగాలని టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు సవాల్ విసిరారు. దళితులను ముఖ్యమంత్రిని చేస్తానని కేసీఆర్ తీరని అన్యాయం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌తో నాకు లోపాయికారీ ఒప్పందం అనేది ఆరోపణ మాత్రమేనని చెప్పారు. ఇకపై జరగనున్న ప్రతి ఎన్నికల్లో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో దళితులపై జరుగుతోన్న దాడులను ఖండిస్తున్నాను అని తెలిపారు. భూస్వాములకు సైతం రైతుబంధు ఇస్తోంటే ప్రతిపక్షాలు ఎందుకు మౌనంగా ఉంటున్నాయని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రివర్గంలో వెనుకబడిన వర్గాలకు అన్యాయం జరుగుతునే ఉందని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు.

భర్తతో కలసి హోళీ వేడుకల్లో పాల్గొన్న కాజల్

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్, గౌతమ్ కిచ్లుని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. పెళ్లయిన తర్వాత తొలి హోళీ పండుగ జరుపుకుంది టాలీవుడ్ చందమామ. అనంతరం హోళీ పండుగ తమ జీవితంలో సంతోషకరమైన రంగులు వెదజల్లుతోందని కాజల్ చెప్పుకొచ్చింది. 'చిన్నప్పటి నుంచి హోళీ పండుగకు నా జీవితంలో ప్రత్యేక స్థానం ఉంది. పెళ్లయిన తర్వాత వచ్చిన తొలి హోళీ ఇది కాబట్టి ఎ÷-జగ్రిటింగ్‌గా ఫీలవుతున్నాను. కోవిడ్ వలన పరిమితంగా జరుపుకుంటున్నాం.. సహజమైన సేంద్రీయ రంగులతో హోళీ వేడుకను ఎంజాయ్ చేస్తున్నాం..' అంటూ కాజల్ పేర్కొంది. హోళీ సందర్భంగా తన భర్తతో కలిసి దిగిన ఫొటోని సోషల్ మీడియాలో షేర్ చేయగా, ఆమె ఫ్యాన్స్ హోళీ శుభాకాంక్షలు తెలియజేసారు. రీసెంట్ గా 'మోసగాళ్లు' సినిమాతో అలరించిన కాజల్.. ప్రస్తుతం చిరు సరసన ఆచార్య సినిమాలో నటిస్తోంది.

జాతీయస్థాయి వీల్చైర్ టోర్నీ రన్నరప్ సాధించిన తెలంగాణ కెప్టెన్ ఫారూఖ్‌కు రూ.10 వేల నగదు పారితోషికం

రాజన్న సిరిసిల్ల, మార్చి 29: (నేటినిజం ప్రతినిధి):రాజస్థాన్ రాష్ట్రంలోని ఆల్వార్ లో దివ్యాన్గ్ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ఆఫ్ ఇండియా (డి.సి. సి. బి. ఐ) నిర్వహించిన వీల్చైర్ (దివ్యాంగులు) క్రికెట్ జాతీయ స్థాయి టోర్నీ లో తెలంగాణ జట్టును రన్నరప్ గా నిలబెట్టిన తెలంగాణ జట్టు కెప్టెన్ కరీంనగర్ కు చెందిన మహమ్మద్ ఫారూఖ్ ను ఎంఐఎం కార్యాలయం దారుస్సలాంలో సోమవారం ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ?.10 వేల నగదు పారితోషికం అందించి.. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ శారీరక వికలాంగుడైన ఫారూఖ్ ఆత్మవిశ్వాసంతో, గుండె నిబ్బరం తో ప్రభుత్వం ద్వారా ఎలాంటి ప్రోత్సాహం లేకపోయినప్పటికీ తెలంగాణ జట్టుకు కెప్టెన్ గా కరీంనగర్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి, తెలంగాణ జట్టును జాతీయ స్థాయిలో రన్నరప్ గా నిలిపి, తెలంగాణ కీర్తి పతాకను దేశవ్యాప్తంగా ఇనుపడింపజేసిన ఫారూఖ్ ను, జట్టు సబ్యులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తగిన ప్రోత్సాహకాలు అందజేయాలని కోరారు. సకలాంగులైన క్రికెటర్లను ప్రభుత్వం ఏవిధంగా ప్రభుత్వం ప్రోత్సాహం అందించి (హెచ్ సి ఏ) ద్వారా ఆడుకుంటుందో, వీల్చైర్ క్రికెట్ ఆడుతున్న దివ్యాంగులపై ప్రభుత్వం దృష్టి సారించి తగిన విధంగా ప్రోత్సాహకాలు అందించి వెన్ను తట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీల్చైర్ క్రికెటర్లు ఎదుర్కొంటున్న సమస్యల తమ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ కి, రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ వినోద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేట్లు కృషి చేస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో షాకిర్ అల్ నహ్రి, అయ్యుబ్ భాజామాల్ తదితరులు ఉన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు,పెన్షన్, డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి: జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సంగ స్వామి యాదవ్

రాజన్న సిరిసిల్ల, మార్చి 29: (నేటినిజం ప్రతినిధి): అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు పెన్షన్ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్ అన్నారు సోమవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ అప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డు తప్ప కొత్తగా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇచ్చింది ఏమీ లేదని అని ఆయన అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న టువంటి తెలంగాణలో మన నిధులు నియామకాలు ఎటు పోయావని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో సామాన్య ప్రజలు లబ్ధి పొందింది ఏమి లేదని ఆయన అన్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజల పక్షాన ఉండి పోరాడుతామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, లింగంపల్లి కిరణ్,కనికరపు రాకేష్, గుడిసె కర్ణాకర్, కొలకని రాజు, వస్తాదు కృష్ణ, తంగెళ్ల గణేష్, గెంటి యాల ప్రకాష్, పల్లకొండ అమర్, తదితరులు ఉన్నారు

తెలుగుదేశం పార్టీ 40 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు